

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 19 అక్టోబర్ 2023 | 16 పేజీలు


## యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**-సాక్ష్యం యాప్‌ద్వారా దివ్యాంగులకు ఇంటివద్దకే వాహనాలు**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు అందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు.



16లో..



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

2 లో..





- 6 గ్యారంటీ స్కీంలను అమలు చేస్తాం
- బిఆర్ఎస్, బిజెపిలను తరిమికొట్టండి
- బిఆర్ఎస్ పార్టీకి ఓటెస్తే బిజెపికి ఓటేసినట్లే
- రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగుతుంది
- దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్య పోరు పాలన
- ములుగు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్కను, భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావును భారీ మెజారిటీతో గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ

**కాంగ్రెస్ అధికారం లోకి రాగానే 6 గ్యారంటీ స్కీంల అమలు**

**బంగారు తెలంగాణ పేరుతో దోపిడి చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం**

*ములుగు వెంకటాపూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ రాష్ట్రం, భారతదేశం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ములుగు జిల్లాలోని రామంజాపూర్ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయ భేరి యాత్ర సందర్భంగా ములుగు, భూపాలపల్లి యోజకవర్గాల మహిళలతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీతో కలిసి మహిళా డిక్లరేషన్ పై ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందని, బంగారు తెలంగాణ పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్ దోపిడికి పాల్పడిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటెస్తే బిజేపికి ఓటేసినట్లేనని, బిఆర్ఎస్, బిజెపిలను తరిమి కొట్టండని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచనా విధానం బిజెపి, బిఆర్ఎస్ పార్టీల విధానాలకు వ్యతిరేకమని, తమది పేద ప్రజల సంక్షేమ ఆలోచనా విధానమని అన్నారు. వచ్చే ఎన్నికలు తెలంగాణ దొరల పాలనకు, తెలంగాణ ప్రజలకు పోటీ అని, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు, కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసి కూడా సోనియా గాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం వందలాది మంది

# జోరుగా బెల్టుషాపుల దందా



**కలిసి రానున్న దసరా పండుగ ఎన్నికల జోరు**

2 లో..

**మద్యం దందా ఆగేదెలా...**

**నెక్కొండ బెల్టుషాపులపై అపార ప్రేమ**

**పట్టించుకోని అబ్కారి శాఖ**

**దసరా పండుగ, ఎన్నికల జోరులో బెల్టుషాపులు**

**మామూళ్ల మత్తులో అధికారులు**

*ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:*

రాభోయే ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని అధికారులు అన్ని శాఖలను అప్రమత్తం చేశాయి. ప్రతి చోటా నిఘా ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన నియమాలు కచ్చితంగా అమలు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఎన్నికలను ప్రభావితం చేసే వాటిలో మద్యం కూడా ఒకటి ఓటర్లను ప్రభావితం చేయడానికి పలు పార్టీల నాయకులు ఓటర్లకు మద్యం సరఫరా చేయడం బహిరంగ రహస్యమే. ఇందులో భాగంగా మధ్యానికి అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు ఆ దిశగా అడుగులు వేయడం లేదు.

**గ్రామాల్లో పెరుగుతున్న బెల్టుషాపులు....**

మండలాల్లో మద్యం దుకాణాలు పూర్తిగా బెల్టుషాపులపై ఆధారపడి నడుస్తున్నాయి. ఒక్కో మండలంలో మూడు నుంచి నాలుగు మద్యం దుకాణాలు ఉంటే ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో బెల్టుషాపులు ఉన్నాయి. బెల్టుషాపులను మద్యం దుకాణాదారులు అధిక రేట్లకు మద్యం అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. బెల్టుషాపులకు గిరాకి పెంచడానికి మద్యం దుకాణాలు ఖచ్చితమైన సమ యాన్ని అను సరిస్తాయి. సాయంత్రం 9గంటలు కాగానే దుకాణాలు మూసి వేస్తున్నారు. బెల్టుషాపులు మాత్రమే రాత్రి పగ లు

2 లో..

## ఎలక్షన్ కమీషన్ ఆదేశాల అమలుకు పూర్తి .... అవగాహనతో ఉండాలి



మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

*మహబూబాబాద్, అక్టోబర్18, ప్రభాతవార్త*

ఎలక్షన్ కమీషన్ జారీ చేసిన ఆదేశాల అమలుకు పూర్తి అవగాహనతో ఉండాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కర్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మాస్టర్ ట్రైనర్ల ద్వారా ఎన్నికల ప్రత్యేక

2లో..

## రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ షార్ట్ ఫిలిం పోటీలకు ఆహ్వానం

**-వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా**



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్‌డే)ను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిదిలో

9లో...

# జోరుగా బెల్టుషాపుల దందా


మొదటి పేజి తరువాయి :

**గ్రామాల్లో పెరుగుతున్న బెల్టుషాపులు....**

మండలాల్లో మద్యం దుకాణాలు పూర్తిగా బెల్టుషాపులపై ఆధారపడి నడుస్తున్నాయి. ఒక్కో మండలంలో మూడు నుంచి నాలుగు మద్యం దుకాణాలు ఉంటే ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో బెల్టుషాపులు ఉన్నాయి. బెల్టు షాపులను మద్యం దుకాణాదారులు అధిక రేట్లకు మద్యం అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. బెల్టుషాపులకు గిరాకి పెంచడానికి మద్యం దుకాణాలు ఖచ్చితమైన సమయాన్ని అనుసరిస్తాయి. సాయంత్రం 9గంటలు కాగానే దుకాణాలు మూసి వేస్తున్నారు. బెల్టుషాపులు మాత్రమే రాత్రి పగలు తేడా లేకుండా 24 గంటలు మద్యం అందుబాటులో ఉండటంతో మద్యం ప్రియులు ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తు న్నారు. దీంతో బెల్టుషాపుకు పెద్ద మొత్తంలో కాసులు వస్తున్నాయి. మద్యం దుకాణాదారులకు మద్యం ప్రియుల కంటే బెల్టుషాపులకు ఎక్కువ మద్యం సరఫరా చేస్తున్నారు. కొన్ని మండలాల్లో డోర్ డెలివరి చేయడం విశేషం.

**కలిసి రానున్న దసరా పండుగ ఎన్నికల జోరు....**

ఎన్నికల కోడ్ అమలు కావడంతో అధికారులు బెల్టుషాపులపై చర్యలు తీసుకుంటారని ఆశించినప్పటికి ఎలాంటి ఫలితాలు లేవు. ప్రస్తుతం దసరా పండుగ కావడం ప్రతి గ్రామ



ంలో విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతుంది. గల్లికో బెల్టుషాపు అందుబాటులో ఉండటంతో మందు బాబులకు అడ్డగా మారింది. అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం విచారకం.

**మామూళ్ల మత్తులో అబ్కారిశాఖ....**

మద్యాన్ని అరికట్టడంలో అబ్కారి శాఖ పూర్తిగా విఫలమైంది. మద్యం షాపులకు పూర్తి స్థాయిలో సహకరిస్తుందని బహిరంగ రహస్యమే. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలు పూర్తిగా బెల్టుషాపులపై ఆధారప పడటంతో బెల్టుషాపులపై కన్నెత్తి చూసే ధైర్యం అబ్కారి శాఖ చేయడం లేదు. ప్రతి నెల ముట్టె మామూళ్ల మత్తులో అధికారులు తేలియాడుతున్నారు. ఎన్నికల సందర్భంగా మద్యం సరఫరాను నియంత్రణలో ఉంచాల్సిన అధికారులు పట్టించుకోకుండా ఉండటంతో గ్రామాల్లో మద్యం ప్రతి గల్లిలో అందుబాటులో ఉంటుంది. పోలీసు ఆబ్కారి శాఖాధికారులు పూర్తిస్థాయిలో బెల్టు షాపులు నియంత్రించడంలో విఫలం అయ్యారు. బెల్టుషాపుల నిర్వాహకులు మద్యం దుకాణ యజమాన్యం అండదండలు ఉండ టంతో ఆబ్కారి పోలీస్‌శాఖపై చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేసు _న్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**నామమాత్రంగా బైండోవర్లు....**

ఒక్కో మండలంలో వందల సంఖ్యలో బెల్టుషాపులు ఉంటే అధికారులు మాత్రం కేవలం పదిలోపు మందిని అబ్కారి శాఖ అధికారులు తహ సీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేస్తు న్నారు. దీంతో వారి పనితనం కనబ డుతుంది. మామూళ్ల మత్తులు ఉండటంతో ఉన్నతాధికారుల ఒత్తిడిని తట్టుకోలేక తూతూ మంత్రంగా కొంతమందిని బైండోవర్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రతి గ్రామంలో బెల్టుషాపులు లేకుండా చూసారని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటే గ్రామాల్లో బెల్టుషాపులు లేకుండా చూడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. తాగిన మైకంలో గ్రామాల్లో గొడవలు పెరుగుతున్నాయని చిన్న గొడవలు కాస్తా తాగిన మత్తులో ప్రాణాల మీదకి వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం లేని గ్రామా లని చూడాలని గ్రామస్తులు వేడు కుంటున్నా అధికారులు స్పందించి ప్రజల పక్షాన నిలబడి బెల్టుషాపులు లేని గ్రామాలను తయారు చేస్తారో లేక మద్యం దుకాణాదారులకు దాసోహం అవుతారో వేచి చూడాల్సిందే.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

మొదటి పేజి తరువాయి :

ప్రాణాలను త్యాగం చేశారని, ఈ సందర్భంగా శ్రీకాంతాచారిని మనం తలుచుకోవాలని తెలిపారు. రాష్ట్ర ంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి వారిని ఆదుకుంటామని పేర్కొన్నారు. ఎన్నికల ము ందు కేసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక మోసం చేశారని, ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయలేదని, ధరణి పేరుతో ప్రజలు భూములను లాక్కున్నారని, దళితులకు 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇళ్లు ఏమైందని, పోడు రైతులకు అన్యాయం చేశారని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమైందని వారు ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఇంటికో ఉద్యోగం ఇస్తామని మరిచారని తెలిపారు. తెలంగాణలో రైతుల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని పండించిన ధాన్యంతో పాటు రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర చెల్లిస్తామని వివరించార. కాళేశ్వరం ప్రాజెక్టు





పేరుతో లక్ష కోట్ల రూపాయలు కేసిఆర్ జేబుల్లోకి వెళ్లాయని, ఈ దోపిడి పాలనను అంతం చెయ్యాలంటే ప్రజలు ఐక్యంగా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని వారు తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలు చరమ గీతం పాడాలని లేకుంటే రానున్న రోజుల్లో మరింత నష్టపోతామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, ఓబీసీలకు నా ్యయం చేస్తామని వారు తెలిపారు. విభజన సమయంలో కేంద్రం ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ఇంత వరకు ఏర్పాటు చేయక బిజెపి మీద కాంగ్రెస్, కాంగ్రెస్ మీద బిజెపిలు ఆరోపణలు చేసుకుంటూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, ఈ కుట్రలు తిప్పికొట్టాలంటే ప్రజలు కాంగ్రెస్ కు మద్ధతుగా నిలవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ స్కీములను అమలు చేసి ప్రజలను ఆదుకుంటామని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వివరించారు. మహాలక్ష్మీ ్మ పథకంలో మహిళలకు ప్రతి నెల రూ. 2500లు, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసాలో ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేలు పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12 వేలు, సంవత్సరానికి రూ. 500లు వరి పంటకు పంట బోనస్, గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్‌లు ఉచితమని, ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్లు లేని ప్రతి పేదవారికి ఇంటి స్థలం, రూ. 5



లక్షలు, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత పథకం కింద రూ.4 వేలు వృద్ధులకు నెలవారి పెన్షన్‌లు, రూ. 10 లక్షలు రాజీవ్ ఆరోగ్య బీమా, ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, ప్రజలంతా



కాంగ్రెస్‌కు ఓటు వేయా లన్నారు. ములుగు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్కను, భూపాలపల్లి కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ



రావులతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉత్తం కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, గండ్ర సత్యనారాయణ రావు వేలాది మంది కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాగా ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో పోలీసులు భారీ ఎత్తున భద్రతా ఏర్పాట్లు నిర్వహించారు.

# ఎలక్షన్ కమీషన్ ఆదేశాల అమలుకు పూర్తి అవగాహనతో ఉండాలి

మొదటి పేజి తరువాయి :

ఎన్నికల ప్రత్యేక అధికారులకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో ఎలక్షన్ కమీషన్ జారీ చేసిన ఆదేశాలను ఎన్నికల ప్రత్యేక అధికారులు, సిబ్బంది అమలు చేయాల్సిన అంశాలను ట్రైనింగ్ బృందం అవగాహన పరుచాలని అందుకు సంబందించిన మెటీరియల్ తయారుచేసుకొని ప్రతి అంశం



అందులో పొందుపరిచి అధికారులకు అర్థవంతమైన విధంగా తెలియజేయాలని అన్నారు. ముందుగా శిక్షణ అధికారులు ఎలక్షన్ కమీషన్ వారు కొత్తగా చేర్చిన అంశాలకు సంబందించిన మాన్యువల్‌లో నిశితంగా చదువాలన్నారు. ఎలక్షన్ విధులలో పనిచేసే వివిధ విభాగాలకు చెందిన అధికారులకు, సిబ్బందిరకి అన్నిరకాల అంశాలు తెలిసేలా బృందాల వారిగా నివేదికలు తయారు చేసి ఇవ్వాలన్నారు. విధులలో ఉన్న అధికారులకు, ప్రత్యేక సిబ్బందికి విధులపై అవగాహన శిక్షణ అనంతరం అట్టి అంశాలపై ఏ మేరకు పట్టు సాదించారో పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎలక్షన్ ట్రైనింగ్ నోడల్ అధికారి సూర్యనారాయణ, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

## నేడు వెంకటాపూర్‌లో 100 ఓట్ల ఇంచార్జీలు

### బూత్ లెవల్ ఇంచార్జీలు, ఎజెంట్ల సమావేశం

### హాజరవుతున్న ఇంచార్జీ సాంబారి సమ్మారావు

### వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

*వెంకటాపూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు ఆదేశానుసారం వెంకటాపూర్ మండల కేంద్రంలో 100 ఓట్ల ఇంచార్జీలు, బూత్ లెవల్ ఇంచార్జీలు, బూత్ ఏజెంట్ల, గ్రామ కమిటీ అధ్యక్షుల సమావేశం నిర్వహిస్తున్నామని బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి వెంకటాపూర్ మండల ఎన్నికల ఇంచార్జ్ సాంబారి సమ్మారావు ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పీటీసీ, మండల పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్టీ నామినేటెడ్ చైర్మన్ జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు,



ప్రధాన కార్యదర్శులు, జాగృతి నాయకులు, మండల కో ఆప్షన్ సభ్యులు, మండల అధికార ప్రతినిధి, డిసిసిబి డైరెక్టర్లు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు, ముఖ్య మహిళా నాయకులు, ఆత్మ డైరెక్టర్లు, రైతు బందు మండల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, మాజీ మండల అధ్యక్షులు, రైతు బందు సమితి జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని లింగాల రమణా రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని గ్రామస్థుల ఆందోళన

*మల్యాల, ప్రభాత వార్త:*

కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని రాజారం వద్ద గ్రామస్థులు బుధవారం జగిత్యాల మున్సిపల్ కు చెందిన చెత్త డంపింగ్ వాహనాలు అడ్డుకుని తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జగిత్యాల మున్సిపల్ కు చెందిన డంపింగ్ యార్డ్ రాజారం, నర్సింగాపూర్ శివారులోని ప్రాంతంలో ఏర్పాటు చేయగా డంపింగ్ ప్రాంతంలో నిప్పంటించడం వల్ల వస్తున్న పొగ, దుర్వాసన వల్ల రాజారాం, నర్సింగాపూర్ దారుర్, టిఆర్ నగర్, నూకపల్లి, అర్బన్ కాలనీకి చెందిన వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ఈ విషయమే ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని అగ్రహించిన ప్రజలు రాజారాం వద్ద జగిత్యాల నుండి బయలుదేరిన మున్సిపల్ చెత్త వ్యక్తుల లేకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులు ఆందోళన విరమించారు. కాగా డంపింగ్ యార్డ్ దుర్వాసన, పొగ వల్ల అనేక వ్యాధులు, వాసన భరించలేకపోతున్నామని గతంలో ఎన్నిసార్లు తెలిపినప్పటికి కూడా పట్టించుకోలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ నిర్వహణ పై శ్రద్ధ వహించాలని సర్పంచ్ ఎడపల్లి సుగుణ అశోక్, ఉప సర్పంచ్ పిట్టల శ్రీనివాస్ కోరారు.

## పదో వార్డులో శరన్నవరాత్రి ఉత్సవాలు

నర్సంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త



పట్టణంలోని 10వ వార్డులో గల పోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమం 108 ప్రసాదాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నర్సంపేట పట్టణం వార్డు ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, పదో వార్డు మహిళా బృందం వేద పండితులు నిశాంత్‌శర్మచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావుల స్వరూప, నాగిశెట్టి ప్రణీత, తాళ్లపల్లి కళ్యాణి, మామిడాల యాదమ్మ, మామిడాల కవిత, ఆదరసండే రమాదేవి, బోళ్ల సుమ, దుసరి సంపూర్ణ, వేముల సునిత, వార్డులోని పెద్దలు, మహిళలు అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు.

## విద్యుత్‌ను పొదుపుగా వాడండి- డిజిటల్ పద్ధతి ద్వారా బిల్లులు చెల్లించండి



దుగ్గొండి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడుతూ బిల్లులను డిజిటల్ పద్ధతిన చెల్లిస్తే సమయం ఆదా అవుతుందని ట్రాన్స్‌కో ఎస్ఇ మధుసూదన్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో డిజిటల్ పద్ధతిన విద్యుత్ బిల్లులు ఎలా చెల్లించాలనే విధానంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్ డిజిటల్ ఫోన్‌పే ద్వారా చెల్లిస్తే వినియోగదారులతో పాటు విద్యుత్ శాఖకు కూడా సమయం ఆదా అవుతుందని అన్నారు. అదేవిధంగా విద్యుత్‌ను పొదుపుగా వాడాలని అన్నరు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో డీఈ సదానందం, ఏఇ ఆర్.సురేష్ కుమార్, ఏఏవో కే.మాధవరావు, ఎస్ఎల్ఐ బి.రాఘవేందర్, జెఎల్ఎం ఎండి.ఖాజామైనోద్దిన్, జేఏవో ఎంఎస్ రవీందర్‌దేవ్‌లు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్లకు వేతనాలు చెల్లించాలి



దుగ్గొండి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

మల్టీపర్పస్ వర్కర్లకు వేతనాలు చెల్లించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపిడివో కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎంపిడిఓ మాట్లాడుతూ మండల పరిధిలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల వివరాలు సేకరించి వారం రోజుల్లోజీతాలు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా కార్యదర్శి కోతి విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



నర్సంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త

దాసరపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కురుమ కుల సంఘం అధ్యక్షులు కోరె మల్లేషం, సంఘం కమిటీ సభ్యులు ముద్దం రాము, అమ్మ హరీష్, శ్రీకాంత్, వెంకటేష్‌కుమార్, రామ్‌చరణ్, సన్నీ, 10 కుటుంబాలు నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విషజ్వరంతో మహిళ మృతి



గంగారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

గంగారం మండలంలోని కామారం గ్రామ శివారు కల్తీవారి గుంపుకు చెందిన ఈక సమ్మక్క (50) అనే మహిళ విషజ్వరం బారిన పడి బుధవారం మృతి చెందింది. కొన్ని రోజులుగా జ్వరంతో భాధపడుతున్న సమ్మక్కను మెరుగైన వైద్యం కొరకు పెద్దాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందిందని ఆమె భర్త పాపాయ్య తెలిపారు. రక్త కణాలు పూర్తిగా తగ్గిపోయి మృతి చెందినట్లు డాక్టరు నిర్ధారించారని, డెంగీ సోకడం వల్లనే తన భార్య మృతి చెందిందని సమ్మయ్య తెలిపారు. కాగా సమ్మక్క మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది.

## నేరాలు-దారుణాలు

## గిరిజన బంధు హామీని మరచిన కేసిఆర్‌ను మర్చిపోవాలి

– డాక్టర్ గుండాల మదన్‌కుమార్



నర్సంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త

గిరిజన బంధు హామీని మరిచిన కేసిఆర్‌ను మర్చిపోవాలని రాష్ట్ర కార్యదర్శి నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి గుండాల మదన్‌కుమార్ అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ నుండి పెద్ద ఎత్తున బహుజన సమాజ్ పార్టీలో చేరారు. బుర్రి సాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గిరిజన బంధును హామీ అభివృద్ధిని దెవలప్మెంట్ మరిచి కేసిఆర్ అలాంటప్పుడు మనం కూడా కేసిఆర్‌ని మర్చిపోవాలి. టిఆర్ఎస్ పార్టీని బీఎస్పీ స్టేటస్ బహుజన ప్రజలందరు కలిసి బొంద పెట్టడం కాయం మన లక్ష్యమన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తును డాక్టర్ ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్‌ను సీఎంగా చేయాలన్నారు. ఖానాపురం, కొత్తూరు గ్రామాల నుండి 100 గిరిజనులు బిఆర్ఎస్, కాంగ్రెస్ నుండి గిరిజన నాయకులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున బీఎస్పీ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మాసాని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్రి సాగర్, నర్సంపేట అధ్యక్షులు ఒంటరి రాములు, చెన్నారావుపేట అధ్యక్షులు తనుగుల శ్రీకాంత్ ప్రవీణ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధినిని చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరాను



నల్లబెల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

దేశంలో ఎక్కడ లేని విధంగా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని ఈ అభివృద్ధిని చూసి రాష్ట్రం మరింత ముందుకు సాగాలంటే ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అందుకు పార్టీలో చేరుతున్నట్లు గత ఎన్నికల స్వతంత్ర్య అభ్యర్థి జనగాం నాగేశ్వరరావు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బుధవారం చేరారు.

## ప్రవళిక కుటుంబానికి 50లక్షలు చెల్లించాలి

-మండల ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్



చెన్నారావుపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ఎంతో భవిష్యత్తు కలిగి ప్రభుత్వ విధానాలతో నిరాశకు గురై ఆత్మహత్యకు పాల్పడిన ప్రవళిక కులుంబానికి ప్రభుత్వం 50 లక్షలు చెల్లించాలని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ దుగ్గొండి మండలం బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడానికి ముఖ్య కారణం ముమ్మాటికి తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. గ్రూప్ కోసం ప్రిపేర్ అవుతూ పరీక్షల కోసం సిద్ధం అవగా పరీక్షలు రద్దు కావడంతో మనస్థాపానికి గురైన ప్రవళిక ఆత్మహత్య చేసుకుందన్నారు. కానీ పింక్ మీడియా అమ్మాయి మీద అబద్ధపు ప్రచారం చేసి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని అన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి యువత తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్క విజేందర్, యువజ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, పింగిళి అశోక్‌రెడ్డి, పిట్టల విజయ్ పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం బతుకమ్మ

ప్రిన్సిపాల్ సిరికొండ అభితేజ

పరకాల, అక్టోబర్ 18, ప్రభాతవార్త



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ సంబరాలు అని ఎస్వీ జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ అభితేజ అన్నారు. బుధవారం పరకాల పట్టణంలోని ఎస్వీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల అధినేత సిరికొండ శ్రీనివాసచారి, కరస్పాండెంట్ శోభా రాణి హాజరై బతుకమ్మకు పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు అధ్యపకులు బతుకమ్మను తయారు చేసి ఆటపాటలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ పాటలు పాడుతూ చిందులేశారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులను దరించి బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ అభితేజ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. విద్యార్థినీలు సాంప్రదాయల ప్రకారం దుస్తులు ధరించి ఆడిపాడటం అభినందనీయమన్నారు. బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివాజీ, గణేష్, అల్లం మధు, అధ్యపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలుగా సౌజన్యకు అదనపు బాధ్యతలు

**-నియామక ఉత్తర్వులు జారీ చేసిన పుట్ట మధూకర్ -పుట్ట మధుకు కృతజ్ఞతలు తెలిపిన రత్న సౌజన్య రెడ్డి**



**కాటారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శిగా రత్న సౌజన్య రెడ్డి కొనసాగుతున్న నేపథ్యంలో వారికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్ కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా అదనపు బాధ్యతలను బుధవారం అప్పగించి నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. కావున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ వారికి సహకరించవలసిందిగా కోరారు. ఈసందర్భంగా రత్న సౌజన్యరెడ్డి మాట్లాడుతూ.. నాపై ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలుగా అదనపు బాధ్యతలు అప్పగించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్, నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్‌తో పాటు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. రానున్న ఎన్నికల్లో పుట్ట మధు గెలుపు కోసం అలుపెరుగని కృషి చేస్తామని వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎలుబాక సుజాత



**కాటారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జిల్లా టిపిసిసి మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎలుబాక సుజాత- శ్రీనివాస్‌ను బుధవారం నియమించారు. ఈమేరకు వారు నియామకపు ఉత్తర్వులను వారికి అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అలుపెరుగని కృషి చేయాలని కీలక బాధ్యతలను అప్పగించినట్లు వారు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు, జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను, పలు డిక్లరేషన్ అంశాలను గడప గడపకు తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సాయశక్తుల తమవంతుగా కృషి చేస్తానని వారు వెల్లడించారు.

# అగ్గిపుల్లపై వరల్డ్‌కప్‌ను చెక్కిన రజినీకాంత్



**కాటారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

క్రికెట్ వరల్డ్‌కప్ జరుగుతున్న సందర్భంగా కాటారం గిరిజన గురుకుల ఆర్ట్ టీచర్ ఆడెపు రజినీకాంత్ మైక్రో ఆర్టిస్ట్ అగ్గిపుల్ల, చాక్‌పీస్, పెన్సిల్ గ్రాఫైట్‌పై అతిచిన్న పరిణామంలో అగ్గిపుల్లపై 7మిల్లీ మీటర్ల ఎత్తు 2.9సెంటీ మీటర్ల ఎత్తు 1సెంటీమీటర్ వెడల్పుతో పెన్సిల్ గ్రాఫిట్‌పై అతిచిన్న పరిమాణంలో 6మిల్లీ మీటర్ల తెత్త 2మిల్లీ మీటర్ల వెడల్పున్న వరల్డ్‌కప్‌ను సుమారు 5గంటల పాటు శ్రమించి తయారు చేశారు. ఇంతకుముందు కూడా సబ్బుపై, చాక్‌పీస్‌లపై వరల్డ్‌కప్ నమూనాలను తీర్చిదిద్దాడు. క్రికెట్ వరల్డ్‌కప్‌ను ఇండియా సాధించాలనే ఆకాంక్షతో వీటిని రూపొందించాడని తెలిపారు. పలువురు క్రికెట్ అభిమానులు రజినీకాంత్ ప్రతిభకు అభినందనలు తెలియజేస్తున్నారు.

# డిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థిగా చిట్యాల శ్రీనివాస్



**కాటారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

ధర్మ సమాజ్ పార్టీ(డిఎస్‌పి) మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చిట్యాల శ్రీనివాస్‌ని రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారధన్ మహరాజ్ ప్రకటించినట్లు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా అభ్యర్థి చిట్యాల శ్రీనివాస్ మాట్లాడారు. డా.విశారధన్ మహరాజ్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థుల మొదటి విడత జాబితాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ 53మందిని నిర్ణయించి వారికి మొదటి విడత టికెట్లు ఖరారు చేశారని తెలిపారు. రాష్ట్రంలో 7శాతం లేని అగ్రకుల కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఇతర పార్టీల దుష్ట వైఖరి కుటీల రాజకీయాలను మోసపూరిత హామీలను ప్రజాక్షేత్రం ఎన్నికల్లో ఎండగడుతామని, 93శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల అగ్రవర్ణ పేదల తరఫున ఉన్న ఏకూక పార్టీ ధర్మ సమాజ పార్టీ టార్చ్‌లైట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాని అభ్యర్థించారు. మంథని నియోజకవర్గంలో సబ్బండ కులాలు మద్ధతుగా నిలవాలని వారు కోరారు.

# చల్లగరిగ నుండి ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రారంభం

**-బిజెపి శ్రేణులు భారీగా తరలి రావాలి**

**-మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్**



**చిట్యాల, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

బిజెపి ఎన్నికల ప్రచార కార్యక్రమం గురువారం నుండి ప్రారంభం అవుతుందని మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ తెలిపారు. మండలంలోని చల్లగరిగ గ్రామం నుండి ప్రారంభమయ్యే ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని బిజెపి శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పిఏసిఎస్ ఛైర్మన్ రంగ ప్రవేశం..

**-కార్యాలయంలో సద్దుమణిగిన వివాదం**

**-'వార్త' ప్రభావం....**

**చిట్యాల, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బంది మధ్య తలెత్తిన వివాదంపై ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి రంగ ప్రవేశం చేసి విచారించారు. కార్యాలయంలో గత మూడు రోజుల క్రితం అసిస్టెంట్ సీఈఓ అటెండర్ రామ్‌నాథంపై దాడి చేసి కొట్టిన సంగతి తెలిసిందే. ఈవిషయాన్ని ఇటీవల ప్రభాతవార్త పిఏసిఎస్ కార్యాలయంలో కొట్లాట అనే శీర్షికన 'వార్త' కథనాన్ని వెలువరించింది. స్పందించిన ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వైస్ ఛైర్మన్ ఏరుకొండ గణపతిలు ప్రత్యక్షంగా కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఇరువురి మధ్య సయోధ్య కుదుర్చి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశించినట్లు తెలిసింది.

# విద్యుత్ బిల్లుల డిజిటల్ చెల్లింపులపై అవగాహన



**మహముత్తారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

మహముత్తారం మండలకేంద్రంలో విద్యుత్ అధికారులు ఆన్‌లైన్, ఫోన్‌పే, యుపిఐ బిల్లుల చెల్లింపులపై బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ బిల్లుల చెల్లింపులతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని, సదరు వినియోగదారులకు విద్యుత్ బిల్లులు నేరుగా వెళ్లి కట్టే ఇబ్బందులు ఎదురవ్వదని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ యొక్క ఆన్‌రాయిడ్ చరవాణీ ద్వారా విద్యుత్ బిల్లులను ప్రతి నెల చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. ఆన్‌లైన్ విద్యుత్ బిల్లుల చెల్లింపుతో విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని, దాని విధానం పట్ల విద్యుత్ సిబ్బంది ప్రజలకు క్షుణ్ణంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మహముత్తారం సబ్ ఇంజనీర్ కొమురయ్య, లైన్‌మెన్ పి.తిరుపతి, ఈఆర్‌ఓ సిబ్బంది పి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ నేటి బస్సు యాత్రను విజయవంతం చేయాలి



**మహముత్తారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు ఉదయం కాటారం మండలకేంద్రంలో బస్సు యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, బస్సుయాత్రలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నట్లు తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్ నాయకులు కార్యకర్తలు ఉదయం 7గంటలకు మహముత్తారం మండలం నుండి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వక్కల సడవలి, జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, ఎంపిపి రత్నం సుబ్రద-సడవలి, మాజీ జడ్పీటీసీ మడిపల్లి సమ్మయ్య తదితరులు పిలుపునిచ్చారు.

# పోలారం ఉపసర్పంచ్ కుటుంబానికి పరామర్శ



**మహముత్తారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

మండలంలోని పోలారం ఉపసర్పంచ్ ఎర్రోళ్ల బాపు గౌడ్ తల్లి ఎర్రోళ్ల దుర్గమ్మ సంవత్సరానికి ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ హాజరై దుర్గమ్మ చిత్రపటానికి నివాళులర్పి ంచారు. వారి కుటుంబానికి ఆత్మశాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈపరామర్శలో సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్‌తో పాటు ఉపసర్పంచ్ దయ్యాల మీనా-బాపు, సింగిల్ విండో డైరెక్టర్ కంపే రాజయ్య, పోలారం వార్డు సభ్యులు వేల్పుల సమ్మయ్య, గాదె సారయ్య, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# హన్మకొండ వార్త

## మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**రాయపర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు మెంబర్ దోలి సారంగం, బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముత్యాల అజయ్ బిజెపి మండల పార్టీ నాయకులు పూసకుమార్, ముత్యాల అనిల్, పానిష్తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు జగన్, బానోతు రాజు, భూక్య సంగీలాల్, బానోతు నాయకులు బానోతు జగన్, బానోతు రాజు, భూక్య సంగీలాల్, బానోతు బాలాజీ, భూక్య లకపతి, భూక్య హరిసింగ్, గుగులోతు అనిల్ బుధవారం రాష్ట్ర పంచాయతీ రాజ్(గ్రామీనాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మంత్రి ఎర్రబెల్లి పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహానాయక్, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ కర్ర సరిత, రవీందర్‌రెడ్డి, భూక్య భద్రునాయక్, సుధాకర్, పులి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**రాయపర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని కొత్తూరు, బంధన్‌పల్లి కొండాపురం కొండూరు, గట్టికల్ పానిష్తండా, మైలారం తిర్మాలాయపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో పర్వతగిరిలోని ఆయన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు మరోసారి దయాకర్‌రావు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు మరోసారి బిఆర్ఎస్ పార్టీని అధికారంఒలకి తీసు కురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త సమస్యలను తీర్చే బాధ్యత తనదేనన్నారు. కార్యకర్తల కుటుంబంలో సభ్యుడిగా అండగా ఉంటానని మంత్రి ఎర్రబెల్లి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల



సురేందర్‌రావు, సర్పంచ్‌లు కందికట్ల స్వామి, భూక్య దీప్లానాయక్, కోదాటి దయాకర్, కర్ర సరిత రవీందర్‌రెడ్డి, చిన్నాల వనజలక్ష్మి నారాయణ, భూక్య బద్రునాయక్, లేతాకుల సుమతి యాదవరెడ్డి, గాజవెల్లి అనంతప్రసాద్, వివిధ గ్రామాల నాయకులు మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద యాత్రలో ప్రభుత్వ చీఫ్‌విప్

**ప్రభాతవార్త(ప్రతినిధి- హన్మకొండ:**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్నానని వారి సేవకు ఎల్లప్పుడు సిద్దంగా ఉన్న సేవకుడినని వారి ప్రేమాభిమానాలకు దాసుడని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్‌విప్, పశ్చిమ శాసన సభ్యులు బిఆర్ఎస్ అభ్యర్థి వినయ్ భాస్కర్ అన్నారు. ప్రజా ఆశీర్వద యాత్రలో భాగంగా ఆయన 52వ డివిజన్‌లో రాంనగర్ పరిధిలో శుక్రవారం రోజున ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింట తలుపు తడుతూ ప్రతి గడప గడపకు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలను వివరిస్తూ వెళ్లారు. ఈ సందర్భంగా మహిళలు, ప్రజలు పార్టీ శ్రేణులు ఎత్తున ఘనత వీర తిలకాలు దిద్ది, మంగళ హారతులు, మేళతాళాలతో, డప్పు చప్పుల్లతో పూల వర్షంతో సాదరంగా స్వాగతించారు.




వినయన్న వెంటే తామంటూ ఉంటూ భరోసానిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో అన్ని వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు. అన్ని కులాలకు మతాలకు సముచిత స్థానమిస్తూ పండుగలను ఘనంగా నిర్వహించచదని అన్నారు. రైతుబంధు రైతు బీమా, ఉద్యోగులకు కార్మికులకు, ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని తెలిపారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో నియోజకవర్గానికి ఐదు కోట్ల నిధులు, ఐదు ఏండ్ల కాలంలో రాకపోయేవని, కాని నేడు తెలంగాణ పాలనల నియోజకవర్గంలోని ఒక్కో డివిజన్‌కే 20 నుంచి 30 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేశామని వివరించారు. స్థానికంగా కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైన్లను నిర్మించడం జరిగిందని, కమ్యూనిటీ హాల్లను పాలర్కులను అభివృద్ధి చేశామని అన్నారు. కరోనా కాలంలోనూ, వర్షాలు, వచ్చినప్పుడు నియోజకవర్గ ప్రజల వెంటనే ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సుగుణాకర్‌రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్‌గౌడ్, డివిజన్ ఇంచార్జ్ వీరేందర్, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## శ్రీమహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గాదేవి

**పరకాల, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

పరకాల పట్టణంలోని భవానీ కుంకు మేశ్వరస్వామి దేవాలయంలో అమ్మవారికి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ గండె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైభవోపేతంగా నేత్రపర్వంగా నిర్వహిస్తున్నారు. బుధవారం 4వ రోజు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీమహాలక్ష్మి అవతారంలో దుర్గాదేవి దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు కోమల్లపల్లి సంపత్‌కుమార్‌శర్మ మాట్లాడుతూ నేడు దుర్గాదేవి శ్రీమహాలక్ష్మి అవతారంలో దర్శనం ఇచ్చారని మంగళప్రదమైన దేవత ఈ మహాలక్ష్మీదేవి. జగన్మాత మహాలక్ష్మి స్వరూపంలో



దుష్టరాక్షస సంహారాన్ని చేయడం ఒక అద్భుతం మూడు శక్తులు ఒకే శక్తైనా శ్రీ మహాలక్ష్మి అమితమైన పరాక్రమాన్ని చూపించి హలుడు రాక్షసుడిని సంహరించిందన్నారు. లోక స్థితికారనిగా ధన, ధాన్య, ధైర్య, విజయ, విద్య, సౌభాగ్య, సంతాన గజన్ లక్షణులుగా వరాలు ప్రసాదించే అష్టలక్ష్మి సమిష్టి రూపమైన అమృతస్వరూపినిగా శ్రీ దుర్గామ్మ, ఈ రోజు మహాలక్ష్మి దేవిగా భక్తులకు అనుగ్రహిస్తున్నారని పేర్కొన్నారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించడం వల్ల భక్తులందరికి ఐశ్వర్య ప్రాప్తి విజయం లభిస్తుందని ఈ సందర్భంగా వివరిస్తూ ఇక్కడ మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో లలిత పారాయణం భజనలు ఆధ్యాత్మిక ప్రవచనాలు పలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పట్టణ ప్రజలు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## 27 నుంచి కేయూ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో కార్యశాల



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 18 ప్రభాతవార్త :**

కేయూ ఇంజనీరింగ్ కళాశాల(కో ఎడ్యుకేషన్)లో ఈనెల 27, 28తేదీలలో మూడురోజుల కార్యశాల ఈసీఈ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలు సంయుక్తంగా మ్యాట్ ల్యాబ్ అండ్ 3డి ప్రింటింగ్ అప్లికేషన్స్ ఇన్ ఇంజనీరింగ్‌పై నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యశాలకు చివరి సంవత్సరం చదువుతున్న ఈసీఈ, మెకానికల్ ఇంజనీరింగ్ నమోదు చేసుకుని హాజరు కావచ్చునన్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుతో కలిసి విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సదానందం, కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మహేందర్, డా.అసిం ఇక్బాల్, డా.సిహెచ్.రాధికతోపాటు ఒప్పంద అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 24వరకు ఆర్ట్స్ కళాశాలకు సెలవులు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 18 ప్రభాతవార్త :**

సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు 19వ తేదీ గురువారంనుంచి 24వ తేదీ వరకు దసరా సెలవులు ప్రకటించినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగస్తులు 25వ తేదీ నుంచి కళాశాలకు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

## ఆన్‌లైన్ విద్యుత్ బిల్లుల చెల్లింపుపై అవగాహన



**పర్వతగిరి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

ఆన్‌లైన్ విధానం ద్వారా అతి సులువుగా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని ఏడీఈ చంద్రమౌళి అన్నారు. బుధవారం ఆన్లైన్లో విద్యుత్ చెల్లించడంపై అన్నారం గ్రామంలో వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ విధానం ద్వారా విద్యుత్ సిబ్బందికి శ్రమ తక్కువ కావడంతో పాటు వినియోగదారులు సమయం, డబ్బు ఆదా కావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి

**-బిజెపి ర్త్రాష నాయకులు ఎర్రబెల్లి**

**చెన్నారావుపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అందించే నిధుల తోటే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని బిజెపి రాష్ట్ర నాయయకులు ఎర్రబెల్లి మదన్‌మోహన్‌రావు అన్నారు. మండల కేంద్రం లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం ఎప్పిటికైనా అన్నిరాష్ట్రాలను సమానంగా చూస్తుందన్నారు. కేంద్రంపై నిందలు వేయడం రాష్ట్రానికి అల వాటుగా మారిందన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి మరింత వేగవంతంగా జరుగుతుందన్నారు. అలాగే నర్సంపేటలో సిపిఎం, ఎంసిపి, కాంగ్రెస్, తెలుగుదేశం, బిఆర్ఎస్ పార్టీలు 60 సంవత్సరాలు ఎమ్మెల్యేగా కొనసాగారు. వీరి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి మాత్రం అత్యంత మాత్రమే చేశారని ఈసారి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇస్తే నర్సంపేట విద్య, వైద్యం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని, ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్ర నిధులు



భారీగా తీసుకువచ్చి దేశంలోనే నర్సంపేట నియోజకవర్గంను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు గడ్డం అంజనేయులు, వనపర్తి మల్లయ్య్య, కూనమల్ల పృథ్వీరాజ్, కుంబం కోమల్‌రెడ్డి, నూకల కృష్ణయాదవ్, అమ్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధబేరి మహాసభకు తరళిరావాలి

**చెన్నారావుపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

టీఎస్ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇందిరా పార్క్ యుద్దబేరి మహాసభకు మాదిగ కులస్తులు అధిక సంఖ్యలో తళిరావాలని నియోజకవర్గ ఇంచార్జి దళితరత్న వద్దూరి కుమారస్వామి అన్నారు. మండలంలోని స్థానిక రాజీవ్‌నగ్ కాలనీలో బుదవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఎంఆర్పిఎస్‌టిఎస్ మండల అద్యక్షులు ఆకులపల్లి ఉప్పలయ్య అద్యక్షతన



కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమంలో మాదిగలు ముందు వరుసలో నిలబడ్డారు. కేసులు నిర్భంధులు జైలు జీవితం అనుభవించారు. పోరాటంలోని ఎందరో ఆత్మ బలిదానం చేసుకున్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పిన మాట నీటి మీద రాతగా మారిపోయింది. వైకుంఠదామ పేరుమీద పల్లె వనాల పేరుమీద మాదిగల భూములను ప్రభుత్వం ఆక్రమించిందన్నారు. ఇప్పటికైనా మాదిగలంతా ఐక్యతను చాటుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల మహిళా అద్యక్షురాలు మాదా శ్రీలత, ఉపాధ్యక్షురాలు పైస రజిత, ఉపాధ్యక్షులు చిలువేరు యాకుబ్, జంగిలి కేసి అల్వాల ప్రశాంత్, చిల్క నర్సయ్య, బొమ్మకంటి పోశాలు, జంగిల్ యాకుబ్, నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల రాజు పాల్గొన్నారు.

# ప్రజలకు సమన్యాయం బిజెపితోనే సాధ్యం



**నల్లబెల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రజలకు సమన్యాయం జరగాలంటే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని బిజెవైఎం డివిజన్ నాయకుడు సుదగాని ప్రమోద్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమ పార్టీతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీ ఏ ఒక్కటి నెరవేర్చ లేకపోయాడని ఆయన పేర్కొన్నారు. మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపించడంతో సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన దుయ్యబట్టారు. కేంద్రంలో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తేనే సామాన్య మానవులకు న్యాయం జరిగి యువతకు ఉపాధి కల్పన ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఇప్పటికీ ఎన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇచ్చారని, దళితులకు మూడెకరాల భూమి ఎక్కడ పంపిణి జరిగిందని, నిరుద్యోగ భృతి ఏ యువతకు అందిందని ఆయన ప్రభుత్వానికి సూటి ప్రశ్న వేశారు. దేశం మొత్తంలో అనాతి కాలంలోనే ప్రధాని నరేంద్రమోడీ అర్హులైన నిరుపేదలకు నాలుగు కోట్ల ఇల్లు కట్టించి తన నిబ్బద్ధతను చాటుకున్నారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మరో మారు మోసపోవద్దని ఆయన కోరారు.

## ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు



**దుగ్గొండి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ సిఐ కిషన్ అన్నారు. మండల కేంద్రం స్థానిక పోలీస్టేషన్‌లో బుదవారం రాజకీయ నాయకులకు ఎన్నికల కోడ్‌పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాభోయే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేవిధంగా సహకరించాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా స్నేహ భావంతో ఉండాలన్నారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే రాజకీయ నాయకులకు ఎన్నికల కోడ్‌పై అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ పరమేష్, ఎంపిటిసిలు మోర్తాల రాజు, బండి జగన్నాథం, మామునూరి సుమన్, సర్పంచ్ మోడెం విద్యాసాగర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, మాజీ సర్పంచ్ మేరుగు రాంబాబు, నాయకులు భూమ అశోక్, మాచర్ల దేవేందర్, పెంచాల సతీష్, కట్టయ్య్య, రవి, తిరుపతి, తొగరు వెంకటేశ్వర్లు, పూర్ణచందర్‌రావు, శోభన్‌బాబు, బీరం ప్రభాకర్‌రెడ్డి, నాగ రాజు, దూడయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉండి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**చెన్నారావుపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

విభేదాలు ఉన్న పక్కనపెట్టి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి అన్నారు. మండలంలోని కోనాపురం గ్రామంలో బుధవారం గ్రామ అధ్యక్షులు దొంగల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేసి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలని, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సారంగం, ఎంపిటిసి మహేందర్, బాణాపురం రాజేందర్, బాబురావు, వార్డు సభ్యులు చిలువేరు రవి, పురం బసవయ్య్య, సొసైటి డైరెక్టర్ అనుముల రవి, మాజీ సర్పంచ్ కాసుల తిరుమలేష్, మాజీ ఎంపిటిసి ఈదుల నర్సయ్య్య, నర్సింహరెడ్డి, రాజేశ్వర్‌రావు, హరనాథ్, భద్రయ్య్య, పరికి అనిల్, రంగారావు, నవీన్,కుమారస్వామి, స్వామి, ఐలుమల్లు, రవి, దొంగల రమేష్, రాజవీరు తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- ఏసిపి తిరుమల్**

**నల్లబెల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని నర్సంపేట ఏసీపి తిరుమల్ సూచించారు. మండలంలోని నారక్కపేట, రుద్రగూడెం, గుండ్లపహాడ్, బుచ్చిరెడ్డిపల్లి, కన్నారావుపేట, ఆసరవెల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను బుదవారం ఆయన సందర్శించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా ప్రశాంతంగా వినియోగించుకొని పోలీసులతో పాటు పోలింగ్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. అవాంచనీయ సంఘటనలు ఎదురైనప్పుడు నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. కావాలని ఎవరైనా గొడవల సృష్టిస్తే వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వీరి వెంట స్థానిక ఎస్ఐ నయనాల నగేష్, సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

**నర్సంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



నర్సంపేటలో అభివృద్ధి జరిగిందంటే కేంద్ర ప్రభుత్వ నిధులతో కానీ ఒక వ్యక్తి వలన కాదని పార్టీని బలోపేతం చేసే నాయకులు, కార్యకర్తలు బలంగా ఉన్నారని అందువలన నర్సంపేట నియోజకవర్గంలో అందరు కలిసికట్టుగా పనిచేస్తే రాభోయే ఎన్నికల్లో విజయం సాధించాలని కేంద్ర మాజీ మంత్రి వరంగల్ జిల్లా ఎన్నికల ఇన్చార్జి పొన్ను రాధాకృష్ణ అన్నారు. బుదవారం బిజెపి కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నరసింహరాములు ఏర్పాటు చేసిన మండల అధ్యక్షులు, వివిధ మోర్చా అధ్యక్షులు, బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం చేసే అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని మోడి దేశాన్ని అగ్ర స్థానంలో నిలబెట్టిన విషయాన్ని వివరించి బిజెపి గెలుపు కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నరసింహరాములు, వరంగల్ జిల్లా జనల్ సెక్రటరి రేసు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కంబంపాటి ప్రతాప్, నర్సంపేట మాజీ సర్పంచ్ జిల్లా మహిళా మోర్చా అధికార ప్రతినిధి చిలువేరు రజినిభారతి, నర్సంపేట టౌన్ అధ్యక్షులు బాల్నె జగన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

**దుగ్గొండి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలని నర్సంపేట నియోజకవర్గం యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని పోనకల్ గ్రామంలో బుదవారం సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. మరోసారి నర్సంపేట నియోజకవర్గ ప్రజలు పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మకంటి ఊర్మిళ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి బండి జగన్నాథం, నాయకులు సంజీవరావు, రెడ్డబోయిన రాజ్‌కుమార్, భార్గవ్, శ్రావణ్, కిరణ్, రాజు, అన్వేష్, సునిల్, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఏజెన్సీలో బీఆర్ఎస్‌కు ప్రగతి బాటలు..!

**-గ్రామకమిటీ ఆధ్వర్యంలో భారీగా చేరికలు అవుతున్న వైనం -హరితహోటల్‌లో సమావేశం అనంతరం బడే జ్యోతికి పట్టు ఇస్తున్న యువకులు -మండల కమిటీ నాయకులు కృషితో కేసీఆర్ పథకాల పట్ల అవగాహన -మండల యూత్ సభ్యులు మనోజ్ ఆధ్వర్యంలో ముందుకొస్తున్న యువకులు -ప్రజాసమస్యలను పరిష్కరిస్తామని బడే జ్యోతి వెల్లడి**



మేడారం, ప్రభాతవార్త : ఏజెన్సీ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీకి ప్రగతి బాటలు వేస్తున్నారు. పట్టుకోసం నాయకులంతా విస్తృతంగా పర్యటిస్తూ అవగాహన కల్పిస్తు న్నారు. ఇటీవల హరిత హోటల్‌లో జరిగిన సమావేశంలో కేసిఆర్ ప్రజల కోసం చేస్తున్న పథకాలను అవగాహన కల్పిస్తున్నారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భారీగా చేరికలు అవుతు న్నారు. మండల కమిటీ అధ్యక్షుడు దండుగల మల్లయ్య ఆధ్వర్యంలో మండల నాయకులు యువకుల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతున్నారు. ప్రతి గ్రామంలోని యువకులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను తెలుపుతున్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ప్రజలకు అన్ని విధాలుగా సమస్యలను పరిష్కరించాలని అధిష్టానం దృష్టిలో ఉంచారు. అదేవిధంగా తాడ్వాయిలో చాలాకాలంగా అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నటువంటి శివుని గుడిని అభివృద్ధి చేసేందుకు జడ్పీచైర్‌పర్సన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. సాగునీళ్ళ సౌకర్యం అరకొరగా ఉంది. అధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన్పటికి పట్టించుకోవడం లేదని యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యువకులు బీఆర్ఎస్‌లో చేరడం తామున్నామని చెప్పడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేటి ఇంద్రారెడ్డి, పిన్నింటి యాదిరెడ్డి, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, జిల్లా సీనియర్ నాయకుడు పులుసం పురుషోత్తం, మాజీ మండల ప్రెసిడెంట్ బందారు చంద్రయ్య, గ్రామకమిటీ అధ్యక్షుడు బందారు సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దేగల నరేందర్, మైపాల్‌రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు సల్లూరి లక్ష్మన్, యూత్ సభ్యులు తాటి దిలీప్, గట్టు వంశీ, చీమల శ్రావణ్, తుమ్మల రాజేందర్, రోహిత్‌కుమార్, నిఖిల్, మునుగొండ నవీన్, మంతెన శ్రీను, నాగరాజు, నరేష్, ప్రవళిక, స్వరూప, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ అలంకారంలో అమ్మవారు

**5.50 లక్షల నగదుతో ప్రత్యేక అలంకరణ ప్రత్యేక కుంకుమ అర్చనలు**



ఏటూర్‌నాగారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త: మండల కేంద్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రులమహోత్స వాలలో భాగంగా స్టార్ యూత్ ఆధ్వ ర్యంలో శ్రీ వాసవి కన్యకాప రమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో దుర్గాదేవి అమ్మవారి మహాలక్ష్మీ అలంకారంలో బుధవారం భక్తులకు దర్శమిచ్చారు. ఈ సందర్భంగా కమిటీ వారు అమ్మవారు 5. 50 లక్షల నగదుతో ప్రత్యేక అలంకరణ చేశారు. అర్చకులు రాధాకృష్ణ శర్మ వేద మంత్రాలతో ప్రత్యేక పూజల నిర్వహించి మహిళలచే కుంకుమ అర్చనలు చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం మాలాధారణ స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నూకా ప్రభాకర్,వెలకుర్తి లక్ష్మణా చారి,ముక్కెర భిక్షపతి,డా. భరత్ రెడ్డి, పర్వతాల ప్రసాద్, ముక్కెర లాలయ్య, మడిగెల నరేష్, పున్నెం కిరణ్, రామగోని ప్రమోద్, రాంబాబు, గంజి రమేష్, గాదె సత్యం, కోటి, అరవింద్, బండ రమేష్, అటిక రాజ్యలక్ష్మి, హేమ, శిరీష, నాగమణి, ప్రసన్న, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి



ఏటూర్‌నాగారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీ దేవి శరన్నవరాత్రుల మహోత్స వాలలో భాగంగా మండల కేంద్రంలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలకు బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు (లక్ష్మణ్‌బాబు), ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులురాధాకృష్ణ శర్మ అర్చనలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వారిని కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా స త్కరి ంచారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ప్రజలంతా నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, సర్పంచ్ ఈసం రామమూర్తి, ఎంపిపి అంతటి విజయ నాగరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, తుమ్మ మల్లారెడ్డి , కాకులమర్రి ప్రదీప్‌రావు, తాడూరి రఘు, సర్దార్ పాషా, రాంనర్సయ్య, గండేపల్లి నర్సయ్య, ఎంపిటీసీలు కమ్మరి స్వప్న, చంద్రబాబు, కోట నర్సింహులు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్టి కాలనీలో ఉచిత వైద్యా క్యాంప్



మంగపేట రూరల్ ప్రభాతవార్త: చంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వాడగూడెం గ్రామంలో ఎస్టి కాలనీ హెల్త్ క్యాంపు నిర్వహించారు. గ్రామ ప్రజలందరికీ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ యమున, శైలజ పిహెచ్ఎన్, భాగ్యలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు. 42మందికి డెంగ్యూ, మలేరియా టెస్టులు చెయ్యగా ఒక్కరికి కూడా పాజిటివ్ రాలేదు.

## బీజేపీలోకి భారీ చేరికలు

**సాధరంగా ఆహ్వానించిన అజ్మీర ప్రహ్లాద్**



ఏటూర్‌నాగారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త: ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుండి పలువురు కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ తీర్థం బుధవారం పుచ్చుకున్నారు. ఏటూర్‌నాగారం మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డా. అజ్మీర ప్రహ్లాద్ చేతుల మీదుగా కందకట్ల వేణు, గడ్డం శ్రీధర్, చిదిరాల గంగాధర్, మర్రి భిక్షపతి, ప్రవీణ, చిట మట నాగరాజు, గొట్టె రవి,మారకోటి ,నరేంద్ర చంద్రయ్య, కంకణాల సత్యం, నీరాటి చిరంజీవి, అంతటి సమ్మక్క, గాదిచర్ల లక్ష్మీ, రాజన్న, దేవేందర్, ఆదినారాయణ, భాగ్య, చింతకింది రాంబాబు తదితరులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరామ్, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వావిలాల జనార్దన్, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు గద్దం సత్యం, జిల్లా నాయకులు గట్టు మహేందర్, శ్రీనివాసరెడ్డి, హేమాద్రి, బీజేవైఎం మండల అధ్యక్షులు వినుకొళ్ల చక్రవర్తి , జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మీ, మండల ప్రధాన కార్యదర్శి గాడి చర్ల రాజశేఖర్, ప్రణయ్, సంపత్,బాలసాని సుగుణ, ప్రశాంత్, రంజిత్, పవణ్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌పై అవగాహన బిల్లుల చెల్లింపుకు దోహదం

**-కరెంటు వినియోగదారులు ఈ సేవలను వినియోగించుకోవాలి -ఇంటింటా పర్యటనతో అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం -పై అధికారుల ఆదేశానుసారం గ్రామాల్లో కరెంటు అధికారులు విస్తృత సేవలు**



మేడారం, ప్రభాతవార్త : విద్యుత్ వినియోగదారుల కోసం ప్రభుత్వం కరెంటు బిల్లులు చెల్లించేందుకు సులభమైన పద్ధతిని ప్రవేశపెట్టింది. గ్రామస్తులు ఇబ్బంది పడకుండా అధికారులు ఇళ్ళు ఇళ్ళు తిరగకుండా ఆన్‌లైన్ సర్వీసులను వినియోగంలోకి తెచ్చింది. తాడ్వాయి మండలంలోని మేడారం, కాటాపురం, బీరెల్లి ఏరియాలలో విద్యుత్ అధికారులు పర్యటిస్తూ గ్రామపంచాయతీ ఆఫీసుల వద్ద అవగాహన సదస్సును నిర్వహిస్తున్నారు. విద్యుత్ వినియోగదారులు ఆన్‌లైన్ పద్ధతిపై బిల్లులను చెల్లించినట్లు అయితే ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. గతంలో ఉన్నవిధంగా హోటళ్ళ వద్ద గ్రామపంచాయతీ ఆఫీసుల వద్ద బిల్లులు చెల్లించాలని చెప్పేదన్నారు. దీనితో రెండు విధాలుగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం దురదృష్టితో విద్యుత్‌శాఖ ద్వారా ఆన్‌లైన్ సర్వీసులను వినియోగంలోకి తెచ్చిందన్నారు. వినియోగదారుడు నెలసరిగా వచ్చిన విద్యుత్ బకాయిలను ఆన్‌లైన్ ద్వారా అధికారులు తెలిపిన అడ్రస్సుకు బిల్లులు చెల్లించినట్లు అయితే సులభంగా ఉంటుందన్నారు. అక్టోబర్ నెల నుండి ఆన్‌లైన్ సర్వీసులు వినియోగంలోకి తెచ్చామన్నారు. మండలం పరిధిలోని ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏఈ రంగారావు, జూనియర్ లైన్‌మెన్ హరీష్, లైన్‌మెన్ కూషనసతీష్, జూనియర్ లైన్‌మెన్ అమీర్‌ఖాన్, కత్తర్ రాజ్‌కుమార్, హెల్పర్ దేవరకొండ రాజు, విద్యుత్ బిల్ కలెక్టర్, విద్యుత్ సర్వీసుల సేవకుడు పల్నాటి సర్వయ్య, పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కు సన్మానం



తాడ్వాయి, ప్రభాతవార్త : బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ తోట రవీందర్‌ను యూత్ అధ్యక్షుడు గడ్డం రాజ్ కుమార్, పిఏసిఎస్ కాయితి లింగాచారి, కాయితి శీను, కాయితి కృష్ణచారి, నిర్మల లు కలవడం జరిగింది. అనంతరం తహసిల్దార్ తోట రవీందర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## విద్యుత్ వినియోగదారులకు అవగాహన కార్యక్రమం



గోవిందరావుపేట ప్రభాతవార్త: మండలంలోని పసర విద్యుత్ బిల్లులు ఆన్లైనోకల ఫోన్‌పే, పేటీఎం, గూగుల్‌పే ద్వారా చెల్లింపటకై బుధవారం అవగాహన కార్యక్రమం వినియోగదారులకు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ..వినియోగదారులకు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా బుధవారం మండ లంలోని 250మంది, విద్యుత్ వినియోగదారులు ఆన్లైన్లో బిల్లులు చెల్లిం చారని, లైన్ ఇన్స్పెక్టర్ రామచంద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పసర ఏఈ దేవ్ సింగ్, జేఏఈ నాగార్జున, సబ్ ఇంజనీరింగ్ సుమంత్, లైన్ ఇన్స్పెక్టర్ రామచంద్రయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కుమార్, రేణుకా దేవి, లైన్మెన్లు, కమలాకర్, సుధీర్ కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మండలం తెచ్చాను అభివృద్ధి చేశాను : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ఇనుగుర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

మండల ప్రజల చిరకాల వాంఛ మండలం కావాలనే కోరిక మేరకు ఇనుగుర్తి నూతన మండలాన్ని తెచ్చానని, మండలాన్ని తేవటమే కాకుండా మండలంలోని అయా గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత తనకే దక్కుతున్నందున వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు తమకే ఉందని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.... ముఖ్య మంత్రి కేసిఆర్‌ను ఒప్పించి ఇనుగుర్తి మండలాన్ని తీసుకొస్తానని ప్రజలకు ఇచ్చిన మాట మేరకు తాను ఇనుగుర్తి మండలాన్ని తెచ్చామన్నారు.



ఇనుగుర్తి మండలాన్ని తీసుకొస్తేనే ఓట్లు అడుగు తామని అన్నామని, నేడు ఇనుగుర్తి మండలాన్ని తీసుకొచ్చిన తనకు ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మండల ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రాంమూర్తి, పిఎసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు బేతుమల్ల చంద్రయ్య, మండల వర్కింగ్ అధ్యక్షులు బొబ్బిలి మహేం దర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్, సర్పంచ్‌లు మామిడి శోభన్, అరుణ హరిచంద్, బానోతు నరేష్, ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, ఎంపి టీసిలు పింగిలి శ్రీనివాస్, మంజుల మంగ్యా నాయక్, ప్రధాన కార్య దర్శులు గండు నాగన్న, మలిశెట్టి రవి, జాటోతు శ్రీను, మండల సోషల్ మీడియా ఇంచార్జ్, దార్ల బాస్కర్, మండల యూత్ అధ్యక్షులు తమ్మడపల్లి పవన్, యూత్ ప్రధాన కార్యదర్శి రాజేష్, గడ్డం శ్రీకాంత్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం పాకాల ఎత్తిపోతలు

### బీజేపి నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరిక

కొత్తగూడ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

కొత్తగూడ, గంగారం మండలాలకు సాగునీరు అందించేందుకు పాకాల నుండి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేస్తామని, ఈ ప్రాంత రైతులు మూడు పంటలు పండించే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుంటుందని రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి అన్నారు. బిజెపి నుండి బిఆర్ఎస్‌లో పలువురు చేరిన సందర్భంగా కొత్తగూడ మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీలో చేరికల సందర్భంగా మండలంలోని గుంజేడు ముసలమ్మ దేవస్థానం నుండి భారిగా బైకు ర్యాలీలతో ఓటాయి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు కొమ్మణ బోయిన వేణు ఆధ్వర్యంలో రేణ్యాతండా సర్పంచ్ రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. నాలుగు కిలోమీటర్లు కాలి నడకన బడే నాగజ్యోతికి వాయిద్యాలతో నృత్యం చేస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపి పార్టీకి చెందిన రావోజితో పాటు 15 మంది కొత్తగూడ మండల కేంద్రంలోని గాంధీనగర్ గ్రామంలోని 10 మంది యువత,



బత్తులపల్లి నుండి 10 మందితో పాటు మరో 20 మందికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానంపలికారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసిందని రైతుబంధు సాయం, ఆసరా పెన్షన్ల పెంపు, తెల్ల రేషన్ కార్డున్న కుటుంబాలకు 5లక్షల జీవిత బీమా, సన్నబియ్యం సరఫరా, అర్హులైన పేద మహిళలకు రూ.400లకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా జీవనభృతి రూ.3000లు, మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాలలుగా అప్‌గ్రేడేషన్‌లు అగ్రవర్ణ పేదలకు గురుకుల విద్యాలయాల ఏర్పాటు, కేసిఆర్ ఆరోగ్య రక్ష ద్వారా ఆరోగ్య శ్రీ పరిమితి రూ. 15 లక్షలకు పెంపు, మహిళా సమాఖ్యలను సొంత భవనాలు దశలవారిగా నిర్మాణం, అసైన్డ్ భూములపై ఉండే ఆంక్షలు ఎత్తివేసి యాజమాన్య హక్కుల కల్పనకు కృషి, అనాథ పిల్లల కోసం ప్రత్యేక పాలసీ, సీపీఎస్ ఉద్యోగులకు ఓపిఎస్ వర్తింపు అంశం అధ్యయనానికి కమిటిల పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి ముఖంలో సం తోషం ఉండే విధంగా కేసిఆర్ ఇస్తా రని అన్నారు. బడే నాగజ్యోతి తన తల్లిదండ్రుల ఆశ యాలను నెరవేర్చాలని ప్రజల కొరకు సర్పంచ్‌గా పోటీ చేసి గెలిచి, జెడ్పీటీసి, చైర్మన్‌గా కొన సాగుతున్న తరుణంలో బడే నాగజ్యోతికి కేసిఆర్ అసెంబ్లీటికెట్ ఇవ్వడంతో ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రతి పక్షంగా రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉండి గంగారం, కొత్తగూడ మండలాలను 10 సంవత్సరాలు పాలనచేసి సరైన రోడ్లు కూడా పోసిన దాకలాలు లేవని అన్నారు. ఈ ఎన్నికల్లో నాగజ్యోతిని గెలిపించుకొని అభివృద్ధిని సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాయ చైర్మన్ గోవింద్ నాయక్, చందులాల్ కుమారుడు ధరంసింగ్, కోల వెంకన్న, దేశిడి శ్రీనివాస్ రెడ్డి, కొమ్మణబోయిన వేణు, నెహ్రూ నాయక్, ఈసం సాయికిరణ్, వీరన్న, సిరిగిరి సురేష్, రమేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి గులాబీ గూటికి...

### ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ఉమ్మడి రాష్ట్రంలో లేని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక రంగాలలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడాన్ని చూసి బిజెపి కాంగ్రెస్ పార్టీల నాయకులు కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి పార్టీ గూటికి చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బోలోనిపల్లి, శనిగరం, గ్రామాలకు చెందిన 30 కుటుంబాలు బిజెపి కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బుదవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వంలో ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందడంతో పాటు అనేక అభివృద్ధి పనులు జరిగాయని దానికి నిదర్శనం రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో గత పాలకులు చేసిన అభివృద్ధి కంటే ఐదింతల అభివృద్ధి కేవలం ఐదేళ్లలోని కరోనా కష్టకాలం రెండేళ్లు పోయి మిగతా మూడేళ్ల లోనే పూర్తి చేశానని ఆయన పేర్కొన్నారు. అనతి కాలంలోనే అభివృద్ధి జరిగిందని మరింత అభివృద్ధి జరగాలంటే తనకు మరో అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతి కార్యకర్తను కంఇకి రెప్పలా కాపాడుకోవడంతో పాటు



రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడం బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, క్లస్టర్ బాద్యులు, ఆర్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా నిర్మూలనకు పోలీసులకు సహకరించాలి

మరిపెడ, అక్టోబర్18, ప్రభాతవార్త



గుడుంబా సేవించడం వలన అనారోగ్యానికి యువత గురవుతున్నందున గుడుంబా నిర్మూలనకు పోలీసులకు ప్రజలు సహకరించాలని మరిపెడ ఎస్సై పవన్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని బోత్తలతండాలో మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజు ఆదేశాల మేరకు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 2600లీటర్ల బెల్లం పానకాన్ని, 30లీటర్ల నాటుసారాయిని ద్వంసం చేసి, 20కేజిల పటికను స్వాదీన పర్చుకొని అందుకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్‌కుమార్ మాట్లాడుతూ.. గుడుంబాకు బానిసలై మద్యంతరంగానే సుమారు 20-25ఏళ్ల యువత మృత్యువాత పడుతున్నారని అన్నారు. యువత చెడు విన్యాసాలకు బానిస కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని ఉన్నతమైన స్థాయికి ఎదగాలన్నారు. గుడుంబా తయారుచేసినా, సేవించినా వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మీ ప్రాంతాలలో అక్రమాలకు ఎవరైనా పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నిమ్మతోట జీనత్‌కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం నాగార్జున ముదిరాజ్‌ని గెలిపించండి

### యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

వరంగల్ పశ్చిమ శాసన సభ నియోజకవర్గం నుంచి యంసిపిఐయు అభ్యర్థిగా పోటీలో ఉన్న అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) రాష్ట్ర కార్యదర్శి యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున ముదిరాజ్‌ని ప్రజలు ఆదరించాలని గెలిపించాలని యంసిపిఐయు తెలంగాణరాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. బుదవారం హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గాదగోని రవితో పాటు అభ్యర్థి గడ్డం నాగార్జున ముదిరాజ్, పార్టీ హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, వనర్దన్నపేట అభ్యర్థి మాస్ సావిత్రి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, జిల్లా కమిటీ ఓదయ్య, పార్టీ సభ్యులు జూలూరి ఇందు, మొగిళి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజదాని తరువాత అతిపెద్ద త్రినగరిగా ప్రసిద్ధి గాంచిన వరంగల్, హన్మకొండ, కాజిపేట నగరాలు పూర్తి అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయని కాకతీయ కళా వైభవం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి నోచుకోలేదు. అని కాజిపేట, రైల్వే జంక్షన్ రోజు రోజుకు నిర్వీర్యం అవుతుంటే కాజిపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటులో నిర్లక్ష్యం జరుగుతున్నా ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలో పూర్తిగా వైఫ్యం చెందారని పారిశ్రామిక అభివృద్ధి లేకపోవడంతో నిరుద్యోగం ఈ ప్రాంతంలో స్వైర విహారం చేస్తున్నదని కాకతీయ యూనివర్సిటీ, నిట్ లాంటి విద్యాసంస్థలు ఉన్నప్పటికి వాటికి నిధులు అభివృద్ధికి తీసుకున్న చర్యలు శూన్యమని వలస వచ్చి వేలాది మంది అంసఘటిత రంగంలో భవన నిర్మాణ రంగంలో అడ్డా కూలీలుగా మారి దినం దినం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తీరు కిరాయి ఇండల్లలో ఉండి. అద్దె చెలించలేక చాలి చాలని జీవితాలు గుడుపుతున్నా ప్రజల గురించి పట్టించుకోవడం లేదన్నారు.




## రామంజపూర్ సభకు వేలాదిగా తరలిన మహిళలు

### వివిధ వాహనాల్లో సభాస్థలికి చేరిన మహిళలు

ములుగు / వెంకటాపూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలోని రామంజపూర్ గ్రామ సమీపంలో బుధవారం జరిగిన కాంగ్రేస్ పార్టీ బహిరంగ సభాస్థలికి ములుగు, భూపాలపల్లి నియోజకవర్గాల కాంగ్రేస్ పార్టీకి చెందిన నాయకుల ఆధ్వర్యంలో వేలాది మంది మహిళా కార్యకర్తలు వివిధ రకాల వాహనాల్లో తరలివచ్చారు. ములుగు, భూపాలపల్లి నియోజకవర్గాల నుండి రామంజపూర్ సభాస్థలానికి వచ్చేందుకు ఆయా మండలాల మండల పార్టీ అధ్యక్షుల పర్యవేక్షణలో గ్రామ



కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో గ్రామాలలో ఉదయం నుండే వాహనాలు ఏర్పాటు చేసి వారిని మధ్యాహ్నం నుండి సభాస్థలానికి తరలించారు. వేలాది వాహనాల్లో వేలాది సంఖ్యలో మహిళా కార్యకర్తలు, కాంగ్రేస్ పార్టీ అభిమానులు సభాస్థలానికి చేరుకున్నారు.

# వరంగల్ తూర్పులో బిజెపి షాక్

### 18వ డివిజన్ బిజెపి ముఖ్య నాయకులు బిఆర్ఎస్‌లో చేరికలు
### ఎమ్మెల్యే నరేందర్‌కు యువత పూర్తి మద్దతు

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గం యువత అంతా ఎమ్మెల్యే నరేందర్ నేతృత్వంలో బిఆర్ఎస్ వైపు ఉన్నారని కెసిఆర్ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై 18వ డివిజన్‌కు చెందిన బిజెపి యూత్ నాయకులు వస్కుల అజయ్‌వారి మిత్రబృందం జన్ను శ్రవన్, భుషపాక రంజిత్, జన్ను సందీప్ బుధవారం ఎస్ఎం కళాశాల వద్దనున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో



బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా పార్టీ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గాల తాము చేసిన అభివృద్ధికి కేసిఆర్ నాయకత్వాన నడవాలని వారు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని, అన్ని వర్గాల ప్రజలను గొప్పగా ఆదుకుని అండగా ఉంటామని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకుని కాపాడుకుంటామని పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వస్కుల అజయ్ వారి మిత్ర బృందం మాట్లాడుతూ బిజెపి తెలంగాణ పట్ల అవలంబించిన తీరు వరంగల్ తూర్పు నియోజకవర్గం బిజెపి నాయకత్వంపై నమ్మకం లేక ఎమ్మెల్యే నరేందర్ అభివృద్ధికి ఆకర్షితులై ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపునకు కృషి చేసిన తూర్పున గులాబీ జెండా ఎగుర వేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వస్కుల బాబు, కొమ్ముల సుధాకర్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చల్లాను అధిక మెజార్టీతో గెలిపించండి

### రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు

*సంగెం, ప్రభాతవార్త*

పరకాల నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపి ంచాలని వరంగల్ రెడ్ క్రాస్ సొసైటీ చైర ్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు కోరారు. సంగెం మండల పరిధిలోని మొండ్రాయి, నల్లబెల్లి, నార్ల వాయి గ్రామాల్లోని ఆయా గ్రామ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమా వేశం నిర్వహించారు. ఈసమావేశానికి రెడ్ క్రాస్ సొసైటీ చైర ్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ ఫలాలను ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి నియోజక వర్గంలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు అందించారన్నారు. రెండు పర్యా యాలు ఎమ్మెల్యేగా ఆశీర్వ దించిన పరకాల ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా సీఎం కేసీఆర్‌ను



ఒప్పించి మెప్పించి అధిక నిధులు తీసుకువచ్చి జిలా ్లలోనే పరకాలను అభివృద్ధి పథంలో ముందు వసరలో నిలిపారని అన్నారు. మళ్లీ మూడోసారి ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి ప్రతి ఓటరును కలిసి సంక్షేమ పథకాలతో పాటు దర్మారెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఆయన గె లుపు కోసం ఆహర్నిశలు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామాల్లో బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. కార ్యక్రమంలో వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు పసునూటి సారంగపాణి, మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ కందకట్ల నరహరి, సర్పంచ్ కిషోర్‌యాదవ్, మాజీ ఎంపీపీ వీరచారి, కాపుల కనపర్తి సొసైటీ చైర్మన్ దొమ్మటి సంపత్‌గౌడ్, నాయకులు రాజు, హరి, ఆయా

# రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ షార్ట్ ఫిలిం పోటీలకు ఆహ్వానం

**మొదటి పేజీ తరువాయి :**

విద్యార్థిని విద్యార్థులకు యువతి యువకులకు ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫి, అదేవిధంగా షార్ట్ ఫిల్మిలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు వరంగల్ పోలీషన్ కమీషనర్ తెలిపారు. ఇందుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమీషనర్ వివరా లను వెల్లడిస్తూ (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21 నుంచి 31 వరకు వారో త్సవాలు నిర్వహించబడుతాయని, ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఈ మధ్య కాలంలో తీసిన మూడు ఫోటోలు తక్కువ నిడివి నిమిషాలు ఫిలిమ్స్ తీసి రాష్ట్ర స్థాయి పోటీల కోసం ఈ నెల 22వ తేదిలోపు వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాల యంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్‌డ్రైవ్ 10- 8 సైజు ఫోటోను వరంగల్ కమీషనరేట్ పీఆర్డీవోకు అంద జేయాలన్నారు. ఈ పోటీలకు నామి నేషన్లు పంపించే ఔత్సా హికులు, రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాలు, ఈవ్టీజింగ్, ర్యాగింగ్, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢ నమ్మ కాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్య వసర సమయాల్లో పోలీసులు స్పందన ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పొంపొందించే అంశాలకు సంబందించి గత సంవత్సరం 2022 అక్టోబర్ నుండి ప్రస్తుతం సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటి వరకు తీసిన మూడు ఫోటోల షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి ఉంటుంది. మరిన్ని వివరాల కోసం 8712685050 నెంబర్ ద్వారా పీఆర్‌వోను సంప్రదించా లన్నారు. విద్యార్థులతో పాటు ఔత్సాహికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ కమీషనర్ కోరారు.

# కౌన్సిలర్‌ల అంసతృప్తి పట్ల అసహనం

### కౌన్సిలర్‌లు పార్టీ మారుతున్న ఉహాగానాలపై స్పందన

*భూపాలపల్లి, అక్టోబర్18, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటి చైర్ పర్సన్ భర్తపై ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. భూపాలపల్లి పట్టణంకు చెందిన బిఆర్ఎస్‌లోని కొంత మంది నాయకులతో పాటు కౌన్సిలర్‌లు కాంగ్రేస్ పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న ఉహాగానాల విషయంలో బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మున్సిపాలిటి పరిధిలో బిఆర్ఎస్ నాయకులను సమన్వయం చేయకపోవటం మూలంగా అసంతృప్తి వ్యక్తం చేయటంతో పాటు చైర్ పర్సన్ భర్త అనుసరిస్తు విధానాల పట్ల విసిగిన కొంత మంది నాయకులు, కౌన్సిలర్‌లు కాంగ్రేస్ పార్టీలో చేరుతున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అయింది. అంతే కాకుండా కొంత మంది కౌన్సిలర్‌లు గత కొద్ది రోజులుగా చైర్ పర్సన్ భర్త వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. డబుల్ బెడ్ రూం విషయంలో గత కొంత కాలంగా కొనసాగిన విషయంలో పలువురు కౌన్సిలర్‌లు అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తున్నది. పట్టణంలో జరిగే అభివృద్ధి పనుల విషయంలో సైతం చైర్ పర్సన్ భర్త తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, స్థానిక కౌన్సిలర్‌లకు తగిన ప్రాధాన్యత కల్పించటం లేదని ఉన్నట్లు తెలుస్తోంది. వీరికి తోడుగా పట్టణంకు చెందిన నాయకులు కొందరు సైతం బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రేస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ బుధవారం చైర్ పర్సన్ భర్తను పిలిచి ఎందుకు కౌన్సిలర్‌లతో పాటు ఇతర పార్టీ నాయకులు కాంగ్రేస్‌లో చేరుతున్నారని ప్రశ్నించినట్లు సమాచారం. ఎవరి ప్రాదాన్యత వారికి ఇవ్వనందున అసంతృప్తితో ఉన్నారని, అందరిని కలుపుకుపోయి ముందుకు సాగనందున ఇటువంటి సమస్య వచ్చినట్లు ఎంఎల్ఎ హితవు పలికినట్లు తెలిసింది. కాంగ్రేస్ పార్టీలో చేరే వారిని గుర్తించి వారితో మంతనాలు జరపాలని సూచించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా కొంత మంది నాయకులతో పాటు కౌన్సిలర్‌లు మరో రెండు రోజులలో కాంగ్రేస్‌లో చేరనున్నట్లు తెలుస్తున్నది.

## వరంగల్ వార్త

# హనుమాన్ దేవాలయలో వైభవంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ మహానగరం 23వ డివిజన్‌లోని కొత్తవాడ హనుమాన్ దేవాలయంలో మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్ భక్త బృందం ఆధ్వ ర్యంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహి స్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం నాలుగో రోజు అమ్మవారి కుష్మాండ అవతారంలో అలంకరించారు. అంతేకాకుండా ప్రతిరోజు నిత్య అన్నదానం, మహిళలచే కుంకుమ పూజ పుష్పాలంకరణ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ పూజారి ప్రవీణ్ శర్మచే ఉదయం, సాయంత్రం నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ఆలయ సేవకులు, మహిళలు, స్థానిక పెద్దలు కంభంపాటి కుమార స్వామి, యెలుగం వెంకటమల్లు, శ్రీనివాస్, వీరస్వామి, కూదన సదానందం, ఎ.రవి, మల్లయ్య, మహిళలు పాల్గొన్నారు.

# దుర్గామాతను దర్శించుకున్న ఎంపీపీ

*ఐనవోలు, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు బుధవారం దరి ్శంచుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్ద ప్రసాదాలు అందజేయగా మండప నిరా ్వహకులు ఎంపీపీని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, మాజీ సర్ప ంచ్ మునిగాలసరితా సమ్మయ్య, దుర్గామాత స్వాములు, మహిళలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# బ్యాంక్ డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నిక

*భీమదేవరపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంగం డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుదవారం ఎన్నికల అధికారి నీరజ మాట్లాడుతూ ప్రతి 20 నెలలకు ఒకసారి జరిగే డైరెక్టర్ల ఎన్నికలో 4, 6, 10, 11, 13 స్థానాల్లో 11 నామినేషన్లు వేయగా ఈ ఐదు స్థానాలకు ఏ పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జుమ్మల భీమరెడ్డి అన్నం తిరుపతిరావు, చీక్ల రాజయ్య, బానోతు కిషన్, గద్దె ఐలయ్య, డైరెక్టర్గా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం రామ్‌రెడ్డి ఎన్నికైన డైరెక్టర్లు పాల్గొన్నారు.



జనగామ వార్త



# సద్దుల బతుకమ్మకు మంత్రిని ఆహ్వానించిన నాయకులు

**దేవరుప్పుల, అక్టోబరు 18 ప్రభాతవార్త :**
మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆయన స్వగ్రామంలో దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికిచెందిన బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 20 శుక్రవారం జరిగే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామానికి రావాలని కోరారు. ఈసందర్భంగా శాలువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా యువజన నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు పెద్దారెడ్డి, ఎంపీటీసీ గిరి, మండల ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, గ్రామపార్టీ అధ్యక్షుడు బండారి రాములు, ఉపసర్పంచ్ మానుపాటి వెంకన్న, పోచంపల్లి కొండయ్య, యువజన నాయకులు



దిగోజు కిషోర్‌కుమార్, పానుగంటి కృష్ణ, చంద్రగిరి సంపత్, యాదగిరి, ఆకునూరి ఎల్లయ్య, వార్డుసభ్యులు వెంకన్న, రాములు, రమేష్, మల్లయ్య, రాజు, శ్రీను, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలో రూ.1.35కోట్లు సీజ్

**రఘునాథపల్లి, అక్టోబరు 18 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో జరుగు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రఘునాథపల్లి మండలం టోల్‌ప్లాజా వద్ద పోలీసులు ఎన్నికల అధికారులు నిర్వహిస్తున్న వాహనాల తనిఖీల్లో భాగంగా ఎస్‌బీఐ బ్యాంక్‌కు సంబంధించిన రూ.1.35కోట్లు సీజ్‌చేసినట్లు అధికారులు తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎన్నికల అధికారులతో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎస్‌బీఐ బ్యాంక్‌కు సంబంధించి సరైన ధ్రువపత్రాలు, క్యూఆర్ కోడ్ లేనందున రూ.1కోటి 37లక్షల 50వేలు సీజ్‌చేసి జనగామ ఎన్నికల అధికారి త్రీమెన్ కమిటీకి పంపిస్తున్నట్లు ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి కరుణాకర్, ఎస్ఐలు రఘుపతి, బండి హరికృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీదుర్గామాత దేవి శరన్నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మహా అన్నదానం

**దేవరుప్పుల, అక్టోబరు 18 ప్రభాతవార్త :**



దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామంలో దుర్గామాత మండపం వద్ద దుబ్బ రాజశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు మాచర్ల భిక్షపతి, బొక్క ప్రభాకర్, జిల్లా నాయకులు పెద్దగోని రాజు, సంగిరాజు, గొడిశాల రంజిత్, బబ్బూరి నవీన్, ప్రవీణ్, శివ, దుర్గామాత భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బూత్‌కమిటీల నియామకం

**చిల్పూర్, అక్టోబరు 18 ప్రభాతవార్త :**



మండలంలోని వంగాలపల్లి, చిల్పూర్, దేశాతండా, లింగంపల్లి,శ్రీపతిపల్లి గ్రామాలలో బుధవారం బీఆర్‌ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు చిల్పూర్ మండలం క్లస్టర్‌లలో గ్రామంలో క్లస్టర్ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో బూత్ కమిటీలు వేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ సరిత బాలరాజ్, గ్రామసర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ పిట్టల మహేందర్, గ్రామశాఖ అధ్యక్షులు మాచర్ల స్వామి, రజనికుమార్ పాల్గొన్నారు. బూత్ కమిటీ సభ్యులు గ్రామంలోని పార్టీ కుటుంబ సభ్యులు అందరిని సమన్వయం చేస్తూ గ్రామంనుంచి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషిచేయాలన్నారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, జనగాం యాదగిరి, గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, కొయ్యడ రాందాస్, లోడం రవీందర్, శ్యాంకుమార్‌రెడ్డి, గ్రామనాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**జనగామ టౌన్, అక్టోబరు 18 ప్రభాతవార్త :**



జనగామ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ పి.మంజుల అధ్యక్షతన ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అనురాధ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ తమ ఆనందాన్ని ప్రకటిస్తూ బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులతోపాటు అధ్యాపకులు రంగమ్మ, శ్వేత, సంతోషి, సునిత, మీనా మంజుల, వాణి, సింధూజ, స్రవంతి, ఝాన్సీ, వసీమా, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్న, సతీష్, రాజు, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

**– చీటకోడూరు ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో..:**
జనగామ జిల్లాకేంద్రంలోని చీటకోడూరు ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో మహిళలు ఐదవ రోజు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ తమ ఆనందాన్ని ప్రకటిస్తూ బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు.

## ప్రజాప్రతినిధులు గైర్హాజర్‌పై ఎంపీపీ అసంతృప్తి

**జఫర్‌గడ్, అక్టోబరు 18 ప్రభాతవార్త :**
మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో జఫర్‌గడ్ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు గైర్హాజరు కావడంపట్ల ఎంపీపీ రడపాక సుదర్శన్ అసంతృప్తి వ్యక్తంచేశారు. మండల సర్వసభ్య సమావేశంలో పలుశాఖలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఎంపీపీ సుదర్శన్ మాట్లాడుతూ మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లో సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతీ ఒక్కరు పనిచేయాలని కోరారు. మండలంలోని 21గ్రామ పంచాయతీలకు సర్పంచ్‌లు ఒకే ఒక్క సర్పంచ్ హాజరయ్యారు. ఐదుగురు ఎంపీటీసీలు రావడంతో మండలసభను నిర్వహించారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కరించే సర్పంచ్‌లు రాకపోవడంపట్ల ప్రజలు అసహనం వ్యక్తంచేశారు. ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకుని ప్రతీ ఒక్కరు దానికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, కొడారి కనకయ్య, తహసీల్దార్ అంజనేయులు, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల ప్రచారంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**తరిగొప్పుల, అక్టోబరు 18 ప్రభాతవార్త :**




జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి తరిగొప్పుల మండలకేంద్రంలోని బొంతగట్టునాగారం, బొత్తలపర్రె, జాలుబాయ్ తండా, మాన్‌సింగ్ తండా, వాచ్యతండా, వెంకట్‌తండా, భోజ్యతండా, అంకుషాపూర్ తదితర గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు తరిగొప్పుల మండలప్రాంతం వరికొప్పులగా పేరుగాంచి వడ్లపంటలు అధికమొత్తంలో పండేవని అటువంటి ప్రాంతంలో సాగునీటి ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకుని మంత్రి కేటీఆర్‌తో రూ.72కోట్ల నిధులు తెప్పించుకుని బొత్తలపర్రెలో ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, వచ్చే యాసంగి వరకు మండలంలోని అన్ని చెరువులకు నీటిని నింపే బాధ్యత తనదేనన్నారు. మండల అభివృద్ధికి ఇటీవలనే ముప్పైలక్షలు ఇవ్వడం జరిగిందని, ఇంకా మూడుకోట్లరూపాయలను డ్రైనేజీ సీసీరోడ్లు తదితర పనుల కొరకు వినియోగించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దీవెనలతో మీ ముందకు వచ్చిన నన్ను అత్యధిక మెజార్టీతో శాసనసభ్యుడిగా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు జల్లిసిద్దయ్య, జొన్నగోని సుదర్శన్‌గౌడ్, కొండం మధుసూదన్‌రెడ్డి, బీరెడ్డి జార్జ్‌రెడ్డి, చిలువేరు లింగం, చెన్నూరి సంజీవ, జొన్నగోని కిష్టయ్య, భూక్య జూంలాల్, అన్నిగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో విద్యుత్ బిల్లులు చెల్లించండి

### సమయాన్నిఆదా చేసుకోండి

**జఫర్‌గడ్/ కొడకండ్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త :**



ఘన్ పూర్ డివిజన్ పరిధిలో బుధ వారం అధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ సిబ్బంది ఉద్యోగులు విద్యుత్ వినియోగ దారులకు ఆన్‌లైన్ లో వెబ్‌సైట్/మొబైల్ యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించే సులభమైన, సమయాన్ని ఆదా చేసుకునే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా జఫర్‌గడ్, కొడకండ్ల మండలంలో ఏఈ లు టి.రాములు విశ్వ సాహితీ సారథ్యంలో వివిధ గ్రామాలలో విద్యుత్ సిబ్బంది ప్రత్యేక అధికారులు కలిసి విద్యుత్ వినియోగదారులకు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్, మొబైల్ యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సబ్ ఇంజనీర్లు సాధన, రాంబాబు, రాకేష్, ఫోర్‌మెన్ తిరుపతి, లైన్ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి, ఆనంద్, లక్ష్మారెడ్డి, లైన్‌మెన్లు లక్‌పతి, రాజలింగం, రంజిత్, అన్వర్‌పాషా, గణేష్, కుమార్, జూనియర్ లైన్‌మెన్‌లు ప్రభాకర్, కుమార్, రంజిత్, శ్రీను, పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీకేంద్రం, స్ట్రాంగ్‌రూంలు పరిశీలించిన కలెక్టర్

***పాలకుర్తి, అక్టోబరు 18 ప్రభాతవార్త :***

మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమశాఖ పాఠశాల, జూనియర్‌కాలేజీలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి పంపిణీకేంద్రం, స్ట్రాంగ్‌రూమ్, శిక్షణ తరగతులు, పరిసరాలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహించుటకు స్ట్రాంగ్ రూమ్ భద్రత చర్యలు, ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లలో తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు సూచనలు ఇచ్చారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహించుటకు మాస్టర్ ట్రేనర్స్‌ను సిద్ధంగా ఉంచాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్‌రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు



లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అనంతరం పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామంలో పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని పోలింగ్‌కేంద్రాలకు మౌళిక వసతుల కల్పన ర్యాంపులు తాగునీరు, టాయిలెట్, విద్యుత్ తదితర సౌకర్యాలు అన్నింటిని తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి వెంట పాలకుర్తి రిటర్నింగ్ అధికారి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి టి.వెంకటేశ్వర్లు, నాయబ్ తహసీల్దార్ ఎం.రామారావు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో చేసిందేమీ లేదు

***పాలకుర్తి, అక్టోబరు 18 ప్రభాతవార్త :***

తొమ్మిదేళ్లుగా రాష్ట్రంలో బీఆర్ఎస్‌పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గూడూరు, ఈరవెన్ను గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్, పల్లెపల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ధనికరాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన వారందరికి ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్త, బూత్‌స్థాయి నుంచి సైనికుల్లా పనిచేయాలని తెలిపారు. అనంతరం గూడూరు, ఈరవెన్ను గ్రామాల్లో బీఆర్ఎస్‌పార్టీకి చెందిన పలువురు ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, జలగం కుమార్, ఎన్.వెంగళరావు, అడ్డూరి రవీందర్‌రావు, ఆదినారాయణ, సర్పంచ్‌పుల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షులు దేవేందర్, సోమేశ్వర్‌రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీదుర్గాదేవికి ప్రత్యేక పూజలునిర్వహించిన రాకేష్‌రెడ్డి

***చిల్పూర్, అక్టోబరు 18 ప్రభాతవార్త :***



చిల్పూర్ మండలం గ్రామపంచాయతీ పరిధిలో పదవ వార్షికోత్సవ దుర్గాదేవి ప్రత్యేక పూజలో జనగామ జిల్లా నాయకుడు కేసిరెడ్డి రాకేష్‌రెడ్డి జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు కడియం శ్రీహరి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికమెజార్టీతో గెలువాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, మండల యూత్ అధ్యక్షులు రవిచంద్ర, సాయి,యూత్ సభ్యులు దుర్గాదేవి, స్వామి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దోపిడీ దారులను డిపాజిట్లు రాకుండా తరిమికొట్టాలి

## - డీసీసీ జిల్లా అధ్యక్షులు

## కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

***బచ్చన్నపేట, అక్టోబరు 18 ప్రభాతవార్త :***

స్థానికేతరున్ని తరిమికొట్టి స్థానికుడిని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని, వ్యక్తిత్వాన్ని, గుణగణాలను చూసి ప్రజలు ఆదరించాలని, దోపిడీదారులు, స్థానికేతరుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డిని జనగామకు రానివ్వద్దని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం బచ్చన్నపేటలోని లిమ్రా గార్డెన్‌లో మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వంచ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జనగామ ప్రాంతానికి తన సొంత నిధులతో ప్రణాళికలు చేయించి అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డిని ఒప్పించి గోదావరి నీళ్లను తెచ్చానని, ఎంతో ఎత్తైన ప్రదేశం అయినప్పటికీ అప్పటి భారీ నీటిపారుదల శాఖమంత్రి పొన్నాల లక్ష్మయ్య అంగీకరించకపోయినప్పటికీ రెవెన్యూ మంత్రి రఘువీరారెడ్డితో కలిసి వెళ్లి సీఎం వైఎస్ఆర్‌ను ఒప్పించి కాల్వలు పూర్తిచేసీ ఈ



ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందించామన్నారు. తెలంగాణ ఉద్యమం చేసింది నేనేనని ఇక్కడి ప్రాంత ప్రజలతో మమేకమై తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో ఉవ్వెత్తున లేపింది ఈ ప్రాంత ప్రజలనేనని, కానీ బాగుపడింది మాత్రం కేసీఆర్, ఆయన కుటుంబమేనని విమర్శించారు. తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అని టీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని మాటతప్పి కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్రాన్ని దోచుకున్నదే గాక టీఆర్ఎస్ పార్టీ పేరు మార్చి బీఆర్ఎస్‌తో దేశాన్ని దోచుకుందామని కేసీఆర్ సిద్ధమవుతున్నాడని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలు పట్టించుకోని స్థానికేతరున్ని తరిమికొట్టి ఈప్రాంత అభివృద్ధికోసం పనిచేసే నాయకుడిగా తనను గెలిపించాలని కొమ్మూరి కోరారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీలతో గడపగడపకు వెళ్తూ ప్రచారం నిర్వహిస్తామని ప్రజలు ఆదరించి హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ప్రారంభించారు. కార్యక్రమంలో వేమళ్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, గిరి కొండల్‌రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, కంచరాములు, జిల్లెల్ల సిద్దారెడ్డి, నల్లగోని పుష్పబాలకిషన్, అల్వాల రాధ, మసూద్, విద్యనాథ్, గిద్దెలరమేష్, రొండ్ల తిరుపతిరెడ్డి, జిల్లెల్ల దాయకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, మహాత్మాచారి, గంగం బుచ్చిరెడ్డి, అరగొండ పరుశరాములు, హరిబాబు, మోహన్‌రెడ్డి, బొమ్మర్ల వేణు, వందన, మినలాపురం సిద్దులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## గడపగడపకు పథకాల ప్రచారం

***దేవరుప్పుల, అక్టోబరు 18 ప్రభాతవార్త :***



ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి నియోజకవర్గ నాయకులు కర్రె శ్రీనివాస్‌రెడ్డి దేవరుప్పుల మండలంలోని దేవరుప్పుల, సీతారాంపురం, సింగరాజుపల్లి గ్రామాలలో ప్రధాని నరేంద్రమోడీ పరిపాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి గడపగడపకు వివరించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థిని పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిని గెలిపించాలని తెలిపారు గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషిచేసి బీజేపీ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దేవరుప్పుల మండల బీజేపీ అధ్యక్షులు భాగాల నవీన్‌రెడ్డి, గోలి పెద్ద ఉప్పల్‌రెడ్డి, గుంటి అంజయ్, భాస్కర్, అన్వేష్, అవినాష్, గణేష్, రమేష్ పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో చండిక అమ్మవారు

***పాలకుర్తి, అక్టోబరు 18 ప్రభాతవార్త :***



శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవరోజు చండిక అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈసందర్భంగా అమ్మవారికి చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు కనులారా తిలకించి తరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరకు ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

***రఘునాథపల్లి, అక్టోబరు 18 ప్రభాతవార్త :***

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరను ప్రకటించగా తొలిసారి నియోజకవర్గంకు వచ్చిన సందర్భంగా ఇందిరకు బుధవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కోళ్లరవిగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిడిగొండ వద్ద స్వాగతం పలుకగా అనంతరం మండలకేంద్రంలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గోవర్ధనగిరి గ్రామంలోని దర్గాలో ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషిచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, జిల్లానాయకులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యదవ్, అధికార ప్రతినిధి జీడీకంటి రాజ్‌కుమార్, నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్, స్థానిక ఎంపీటీసీ పేర్ని ఉషారవి, గూడెల్లి శిరీష, సురేష్, షబ్బీర్, పెండ్లి లావన్య, విజయమెరి, పృథ్వి,అశోక్, మహేష్, వెంకటేశ్ పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సింగరేణి కార్మికులకు లాభాల వాటా, అడ్వాన్స్ చెల్లింపునకు గ్రీన్ సిగ్నల్

*భూపాలపల్లి, అక్టోబర్18, ప్రభాతవార్త*

ఈనెల సింగరేణి కార్మికులకు లాభాల వాటాతో పాటు దసరా అడ్వాన్స్ చెల్లించుటకు అంగీకారం తెలిపిందని ఐఎన్‌టియుసి భూపాల పల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య తెలిపారు. ఎన్నికల కోడ్‌ను దృష్టిలో పెట్టుకొని సింగరేణి కార్మికులకు గతంలో ప్రకటించినట్లుగా లాభాల వాటాతో పాటు దసరా అడ్వాన్స్‌ను యాజమాన్యం నిలుపుదల చేసిందని అన్నారు. ఈ విషయంలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ సింగరేణి కార్మికులకు చెల్లింపు చేయాలని కోరుతూ సింగరేణి డైరెక్టర్‌ను కోరగా స్పందించి ఫైనాన్స్ విభాగంకు ఈనెల 21న చెల్లించాలని ఆదేశాలు జారీ చేసిందని వెల్లడించారు. ఇందన శాఖ కార్యదర్శి సునిల్‌శర్మ, కేంద్ర ఎన్నికల సంఘం అధికారి వికాస్‌రాజ్‌ను కలసి కార్మికులకు చెల్లించటం కోసం చర్యలు తీసుకోవాలని కోరగా సానుకూలంగా స్పందించి నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ నాయకులు బి వెంకట్రావు, మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్యలు సింగరేణి కార్మికులకు లాభాల వాటాతో పాటు దసరా అడ్వాన్స్ చెల్లించాలని కోరగా సానుకూలంగా స్పదించి 21న కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు చర్యలు తీసుకున్నారని భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య వెల్లడించారు.

## టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలి

*కోల్‌బెల్ట్, అక్టోబర్18, ప్రభాతవార్త*




ఈనెల 21న సింగరేణి వ్యాప్తంగా జరిగే టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కోరారు. పట్టణంలోని కామ్రేడ్ కోమురయ్య భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఎన్నికల కోడ్‌ను అడ్డం పెట్టుకొని లాభాల వాటాను నిలిపి వేయాలని చూస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలకు, సింగరేణి కార్మికులకు ముఖ్యమైన దసరా పండుగ ఉండగా అడ్వాన్స్ సైతం నిలిపివేయటం సరికాదన్నారు. ఎన్నికల కోడ్ చెప్పి యాజమాన్యం ప్రభుత్వం తొత్తుగా మారి ప్రకటించిన లాభాల వాటాను నిలిపివేయటం సరైందికాదన్నారు. దీపావళీ పండుగ బోనస్‌ను సైతం ఎన్నికల కోడ్ చూపుతూ నిలిపివేసే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల పెన్షన్‌లను లబ్ధిదారులకు ఏ విధంగా అందజేస్తున్నారో అదే విధంగా లాభాల వాటా, దసరా అడ్వాన్స్, దీపావళీ బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో యాజమాన్యం స్పందించని పక్షంలో ఈనెల 21న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ఒక రోజు టోకెన్ సమ్మె చేయనున్నట్లు రాజ్‌కుమార్ ప్రకటించారు. ఈ సమావేశంలో నాయకులు మాతంగిరాంచందర్, కృష్ణమూర్తి, ఎల్ శంకర్, ఐ శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అవార్డు పొందిన శంకర్

*భూపాలపల్లి, అక్టోబర్18, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంకు చెందిన కల్లెపల్లి శంకర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 15న దేశ రాజధాని న్యూడిల్లీలో ఆలిండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అద్యక్షులు నల్లా రాధాక్రిష్ణ, తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు యంయం గౌతమ్ చేతుల మీదుగా కల్లెపల్లి శంకర్ అవార్డును అందుకున్నారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉద్యోగుల విభాగం ఎన్నికల ఇంచార్జీగా పనిచేస్తున్న కల్లెపల్లి శంకర్ బహుజన సాహిత్య అకాడమి అవార్డుకు ఎంపిక కావటం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

## డిస్మిస్ కార్మికుని మృతికి యాజమాన్యం భాద్యత వహించాలి

*భూపాలపల్లి, అక్టోబర్18, ప్రభాతవార్త*

సింగరేణిలో డిస్మిస్ అయిన కార్మికుడు చింతల అక్షయ్‌కుమార్ మనస్థాపంకు గురై మృతి చెందినందున ఇందుకు యాజమాన్యం భాద్యత వహించాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో సింగరేణి యాజమాన్యం 46 మందిని డిస్మిస్ చేయగా తిరిగి ఉద్యోగం రాదనే కారణంతో మానసిక ఆవేదనకు గురైన అక్షయ్‌కుమార్ ఆరోగ్యం క్షిణించి మరణించటం జరిగిందన్నారు. యాజమాన్యం డిస్మిస్ కార్మికులకు తిరిగి ఉద్యోగం ఇవ్వటం కోసం అనేక షరతులు విధించిందని, మానవతా దృక్పదంతో ఎటువంటి షరతులు లేకుండా డిస్మిస్ కార్మికులకు తిరిగి ఉద్యోగాలు ఇస్తే ఇటువంటి మరణాలు ఉండవని అన్నారు. ఇకనైనా యాజమాన్యం స్పందించి ఎటువంటి షరతులు లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.

## పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

*భూపాలపల్లి, అక్టోబర్18, ప్రభాతవార్త*



భూపాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మదుసూదన్ ఆకస్మిక తనిఖీ చేశారు. పిహెచ్‌సిలోని పలు వార్డులు, విభాగాలను తనిఖీ చేసిన అనంతరం ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరు కావాలని, పిహెచ్‌సికి వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. తొలిసారి పిహెచ్‌సికి వచ్చిన డిఎంఅండ్‌హెచ్‌ఓ మదుసూదన్‌కు డాక్టర్ ఉమాదేవి పుష్పగుచ్చం అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రోహిణి, ఉద్యోగులు నీరజ, బృంద, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రహ్లాద్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరికలు

*ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ ఏటూరునాగారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గండేపల్లి సత్యం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజ్మీర్ ప్రహ్లాద్ పాల్గొని, వివిధ పార్టీలనుండి వచ్చిన నాయకులను కార్యకర్తలకు కండువా కప్పి స్వాగతించారు. రామన్నగూడెం మాజీ సర్పంచ్ అంతటి సమ్మక్క, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి సీనియర్ నాయకులు కందగట్ల వేణు, గడ్డం శ్రీధర్, మర్రి బిక్షపతి, చిదరాల గంగాధర్, చిటమట నాగరాజు, పొట్టి రవి, మార కోటి, సలేంద్రపు చంద్రయ్య, కంకణాల సత్యం, చిరంజీవి, గద్దల నరసయ్య, దేవేందర్, ఆదినారాయణ, భాగ్య, రాంబాబు తదితరులు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆజ్మీర ప్రహ్లాద్ మాట్లాడుతూ..కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారు. ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాలలో కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలైన గ్రామాలలో సీసీ రోడ్లు ఉండాలన్న ఉద్దేశంతో గత తొమ్మిది సంవత్సరాల నుండి 36కోట్ల నిధులు ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాలకు ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసం ములుగు జిల్లాకు రూ.900కోట్లతో సమక్క సారక్క సెంట్రల్ యూనివర్సిటీ ఇవ్వడం జరిగిందిని ప్రపంచంలోనే రామప్ప చారిత్రక కట్టడం చూపించి గుర్తింపు తెచ్చింది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నరేంద్ర మోడీకే సాధ్యమైందని అన్నారు. ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి కావాలంటే భారతీయ జనతా పార్టీకి ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, బిజెపి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి వావిరాల జనార్ధన్, జిల్లా నాయకులు గట్టు మహేందర్, గట్ల శ్రీనివాస రెడ్డి, హేమాద్రి, గాడిచర్ల రాజశేఖర్, సంపత్, మహాలక్ష్మి, చక్రి, గద్దల ప్రణయ్, సుగుణ తదితర నాయకులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలే గెలుపునకు పునాది రాళ్లు

**-అభివృద్దిని చూసి ఓటు వెయ్యండి**

**-ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి**

*ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:*



మండలంలో గల శివపురం, గోగుపెల్లి గ్రామల్లో ఇంటింటి ప్రచారంలో భాగంగా నాగజ్యోతి మాట్లాడుతూ..ములుగులో గులాబి జెండా ఎగరడం కాయం అని ధీమా వ్యక్తం చేశారు. అందుకు ములుగులో జరిగే అభివృద్ధి నిదర్శనంగా భావించారు. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ చేయడం, ఫైర్ స్టేషన్ ఇవ్వడం, 100పడకల హాస్పిటల్ డయాలసిస్ సెంటర్ నందు సందులో సిసి రోడ్లు ములుగు నియోజకవర్గ ప్రజలకు పోడు పట్టాలను అందించడం హర్షించదగ్గ విషయం అని చెప్పారు. గ్రామాలలో పల్లెలలో జరిగే అభివృద్దే ఇందుకు నిదర్శనంగా భావించారు. రాబోయే రోజులలో ఏటూరునాగారం ఇంకా అభివృద్ధి చెందాలి అంటే కెసిఆర్ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించగలరని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాస్ సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూనూర్ మహేష్ గౌడ్, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, మాదరి రామయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజరావు, కాల రామకృష్ణ, కొండాయి చిన్ని, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఏనుగుల మహేష్, రాంబాబు, పెంచికల లక్ష్మినారాయణ, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షులు గుజ్జేటి రాజశేఖర్, సర్పంచ్ వంక దేవేందర్ తదతరులు పాల్గొన్నారు.

## గులాబీ జెండా ఎగరడం ఖాయం

*తాడ్వాయి, ప్రభాతవార్త :*



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభర్థి బడే నాగజ్యోతి అన్నారు. తాడ్వాయి మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మంతెన శ్రీను, నాగరాజు, కళ్యాణి, చిన్న ఎల్లయ్య, వంకాయల దుర్గయ్య, పెద ఎల్లయ్య, లక్ష్మి, చెన్నం ఏసుబాబు, వావిలాల దుర్గప్రసాద్, తిప్పనపల్లి నరేష్, సుమారు 50మంది బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి బడే నాగజ్యోతి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిందని అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, జిసిసి డైరెక్టర్ పులుసం పరుషోత్తం తాడ్వాయి ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, డ్యాగల సలేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు బంగారు సాంబయ్య, బండారి చంద్రయ్య, సల్లూరి లక్ష్మణ్, సీనియర్, నాయకులు పత్తి గోపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం



కురవి, అక్టోబర్18, ప్రభాతవార్త

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే సోనియమ్మ ప్రవేశట్టిన ఆరు గ్యారెంటి పథకాలను అమలు చేస్తామని పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ జాటోతు రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన మాట తప్పదన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటి సూత్రాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అవిరె మోహన్‌రావు, మండల ఉపాధ్యక్షుడు బాలగాని శ్రీనివాస్, కామిండ్ల వీరన్న, చిన్నం గణేష్, మిర్యాల లక్ష్మయ్య, ఆనందం, విశ్వనాథం, తరాల వీరభద్రం, కత్తి వెంకన్న, శ్రీను, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

–నల్లెలలో…

మండలంలోని నల్లెల గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ సూత్రాలను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బండి మల్లయ్య, తోట నారాయణ, మంద వీరన్న, వెంకన్న, మురళి, శ్రీను, రాహుల్, గ్రామపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అట్ల బతుకమ్మ వేడుకలు



గార్ల, అక్టోబర్18 ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే విశిష్టపండుగ, మహిళలకు పవిత్రమైన ఇష్టమైన పండుగలలో అతిముఖ్యమైన బతుకమ్మ పండుగ 5వరోజైన బుధవారం అట్ల బతుకమ్మను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ తొమ్మిది రోజుల పండుగలలో భాగంగా ఐదవ రోజు మండల కేంద్రంలో మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ పాలకమండలి సభ్యులతో కలిసి పాల్గొని స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపనంలోని ఆవరణంలో అట్లబతుకమ్మ ఉత్సవాలను ప్రారంభించారు. ఆడపడుచులు తీరోక్కపూలను సేకరణ చేసి పాటలు పాడుకుంటు బతుకమ్మను పేర్చుకొని ఇంటింటి నుండి మహిళలు పేర్చిన బతుకమ్మను నెత్తినబూని ప్రతియేటా ఆనవాయితీగా స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలోని ఆవరణంలో ఒకచోట బతుకమ్మలను పేర్చుకున్నారు. మహిళలందరు చుట్టూ తిరుగుతు డిజె బతుకమ్మ పాటలతో కోలాటమాడి తెలంగాణ సంప్రదాయ బతుకమ్మను ఘనంగా చాటారు. అనంతరం మహిళలు అట్లబతుకమ్మలను చెట్టువద్ద నిమజ్జనం చేశారు. తాము తయారు చేసిన తీపిఅట్ల ప్రసాదంను మహిళలు ఒకరినొకరు ఇచ్చుకున్నాం వాయినమ్మా పుచ్చుకున్నాం వాయినమ్మా అనుకుంటు అందుకున్నారు. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో మహిళలకు ఎలాంటి లోటుపాట్లు జరగకుండా సిబ్బందితో అన్ని ఏర్పాటు చేశారు. ఎస్సై బాణోత్ వెంకన్న మహిళా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, పాలక మండలి సభ్యులు తోడేటి శ్రీనివాస్, సిబ్బంది కిషోర్, మహిళలు, ఆడపడుచులు, యువత, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారుచేస్తే కఠిన చర్యలు



కురవి, అక్టోబర్18, ప్రభాతవార్త

గుడుంబా కాచినా సేవించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై గోపి అన్నారు. బుధవారం మండలంలోని నేరడ గ్రామ శివారు కాకులబోడుతండాలో దాడులు నిర్వహించి 150కిలోల నల్లబెల్లం, 30లీటర్ల గడుంబాను ధ్వంసం చేసి ఒకరిపై కేసు నమోదు చేశామన్నారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. కాకులబోడు తండాలో గుడుంబా తయారు చేస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఇకమీదుట ఎవరైనా గుడుంబా కాచినా, గ్రామాల్లో అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట ఎస్సై నాగేశ్వర్‌రావు, పోలీస్ సిబ్బంది యాకన్న, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

### ప్రభుత్వజూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

గార్ల, అక్టోబర్18 ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి స్రంపాదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినీలు తీరొక్క పూలను సేకరించి అద్యాపకురాలు సహకారంతో బతుకమ్మలను పేర్చి కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ గోవిందరావు అధ్యక్షతన కళాశాలలో బతుకమ్మలను ఒకచోట చేర్చి ఆటాపాటలతో సందడి చేశారు. ఈసందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు రాష్ట్రంలో మహిళలు రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి తొమ్మిది రోజుల పాటు నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. బతుకమ్మ పుట్టుక విశిష్టతను వివరిస్తు భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఏ.ప్రసాదరావు, అద్యాపకులు జి.రఘుబాబు, ఈడబ్యూ ఆనంద్‌కుమార్, వేముల రవీందర్, గొడుగు సోమన్న, సత్యనారాయణ, జోగ్యానాయక్, నాగేశ్వరావు, రాంబాబు, సుజాత, శ్రీనివాస్, స్రవంతి, సంధ్య, అద్యాపకేతర సిబ్బంది విమల, అంబేద్కర్, రాజశేఖర్, సత్యనారాయణ, ముత్తయ్య, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులున్నారు.

## తనిఖీల్లో పట్టుబడ్డ నగదు

మహబూబాబాద్, అక్టోబర్18, ప్రభాతవార్త



జిల్లాకేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో బుధవారం తనిఖీలు చేయగా అనుమానిత వ్యక్తుల నుండి రూ.3.750లక్షల నగదు, 2.750కేజిల వెండి కాయిన్‌లను స్వాదీనం చేసుకున్నట్లు సిఐ వై.సతీష్ తెలిపారు. వివరాల్లోకి వెళితె.. పోలీసుల తనిఖీల్లో భాగంగా ఖమ్మం నుండి మహబూబాబాద్‌కు వ్యాపారం నిమిత్తం వచ్చిన ఇద్దరు వ్యక్తుల నుండి నగదు, వెండి కాయన్స్‌ను స్వాదీనం చేసుకోగా బాధితులు అందుకు తగిన ఆధారాలు చూపడంతో తిరిగి వాటిని వారికి ఇచ్చినట్లు సిఐ పెర్కొన్నారు. ఎవరైనా రూ.50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లే క్రమంలో ప్రజలు తమ వెంట ఆధారాలు ఉంచుకోవాలన్నారు. సిఐ వెంట ఎస్సైలు రాంచరణ్, దీపికరెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే ఎరువులను కొనుగోలుచేయాలి

మహబూబాబాద్, అక్టోబర్18, ప్రభాతవార్త



రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పలు ఎరువుల దుఖాణాలను తనిఖీలు చేసి రిజిష్టర్‌లను పరిశీలించి ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎరువులను రైతులకు ఎం.ఆర్.పి ధరల కంటే ఎక్కువగా విక్రయిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువుల కొన్న సమయంలో ఇతర మందులను లింకుపెట్టి విక్రయిస్తే వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆగ్రోస్‌ల ద్వారా, మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువులను తక్కువ ధరలకు ఇవ్వడం జరుగుతుందని రైతులు దీన్ని వినియోగించుకోవాలన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ



మరిపెడ, అక్టోబర్18, ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే పండుగ బతుకమ్మ పండుగ. ప్రకృతిని పూజించే ఏకైక పండుగ బతుకమ్మను బుధవారం మున్సిపాలిటి కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు ఐదవరోజు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను సర్వాంగ సుందరంగా అలంకరించి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఆటలు, పాటలు, కోలాటాలతో, నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం గ్రామ చివర ఉన్న చెరువుల్లో నిమజ్జనం చేశారు.

## ఆడపడుచులకు ఇష్టమైన పండుగ బతుకమ్మ



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్18, ప్రభాతవార్త

తెలంగాణ ఆడపడుచులకు ఇష్టమైన పండుగ బతుకమ్మ అని శ్రీచైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, డైరెక్టర్ ఇనుగుర్తి పుల్లారావు అన్నారు. బుధవారం ఐదవ రోజు బతుకమ్మ పండుగ సందర్భంగా కళాశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అద్యాపకురాళ్లు, విద్యార్థినీలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి చుట్టూ చేరి ఆటపాటలు ఆడారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు తిరుమలేష్, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, నాగరాజు, కవిత, కళావతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాబోయేది బిజెపియే



మహబూబాబాద్‌టౌన్, అక్టోబర్18, ప్రభాతవార్త

రాష్ట్రంలో త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. పల్లెపల్లెకు బిజెపి ఇంటింటికి హుస్సేన్‌నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని కంకరమిల్లుతండా, ఎల్‌బిజినగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంకరమిల్లుతండా వాసులు రోడ్డులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఎంటో అర్థమవుతుందన్నారు. 2018కి ముందస్తు ఎన్నికల్లో నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఇటీవల కేసిఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోతో ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం

చిల్పూర్, అక్టోబరు 18 (ప్రభాతవార్త): నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో ఎగిరేది కాంగ్రెస్ జెండా అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 110శాతం ఉన్నా ఏడుగురికి మాత్రమే మహిళలకు సీట్లు కేటాయించారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ముప్పైమూడుశాతం ఉన్న ఆరుగురు మహిళలకు నియోజకవర్గ సీట్లు కేటాయించారన్నారు. బీఆర్ఎస్‌లో టికెట్‌లకోసం గొడవలు పెట్టుకుంటున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరికి వచ్చినా కూడా ఈసారి పక్కా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్‌ను గెలిపిస్తామని ఒక హామీతో ఉన్నారని సంతోషం వ్యక్తంచేశారు. కడియం శ్రీహరికి దమ్ముంటే ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేసి ఎమ్మెల్యేగా పోటీచేయాలని పేర్కొన్నారు. ఈసారి బీఆర్ఎస్‌పార్టీని బొందపెట్టడం ఖాయమన్నారు. ఘన్‌పూర్ నియోజకవర్గంనుంచి అధిక సంఖ్యలో ఇతర పార్టీలనుంచి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండలనాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



**-బుగులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఇందిర..:**

మండలంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామిని బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఇందిర సమక్షంలో గీతకార్మిక మండలఅధ్యక్షుడు గానబోయిన రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో ఆయా పార్టీలకు చెందిన కొంతమంది కాంగ్రెస్‌లో చేరారు. గద్దమీదిసురేష్, కందకొల్లు బాలరాజు, దరంరాజు, సాహిలు, కొలిపాక రాజయ్య, పిట్టల రమేష్, నారగోని రవి పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

నెల్లికుదురు, అక్టోబర్ 18, ప్రభాతవార్త




మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ....తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగని, తెలంగాణ ఆడపడుచులు ప్రకృతిని ఆరాధిస్తూ చేసుకునే పూల పండుగనే బతుమ్మ పండుగగా అభివర్ణించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామం అధికారి మర్సకట్ల అనిల్‌కుమార్, అధ్యాపకులు ప్రకాష్‌బాబు, కవిరాజ్, రాంమూర్తి, రఘురాం, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, మహేందర్, రాంమూర్తి, బాబు, సుధాకర్, యాకన్న, సతీష్, సుబాష్, స్పందన, అధ్యాపకేతర బృందం సైదా, ప్రదీప్, కెక్కర్ల లక్ష్మన్, బొనగిరి గౌరి శంకర్, మంగమ్మలతోపాటు ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయ హుండీలెక్కింపు


గార్ల, అక్టోబర్18 (ప్రభాతవార్త):



స్వయాన తిరుమల తిరుపతి ఏడుకొండల వెంకటేశ్వరస్వామి వేటమార్గాన వచ్చి మండల పరిధి మర్రిగూడెం గ్రామం సమీపాన వెలసిన భూదేవి, శ్రీదేవి సమేత వేటవెంకటేశ్వర స్వామివారికి భక్తులు హుండీలో సమర్పించుకున్న కానుకలను బుధవారం ఆలయంలో జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారిణి నందన ం కవిత సమక్షంలో హుండీలెక్కింపు చేపట్టారు. ఈసందర్భంగా అధికారిని మాట్లాడుతు భక్తులు హుండీలో స్వామివారికి సమర్పింపున్న కానుకలు మొత్తం 1,74,598 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈహుండీ పైకమును దేవస్థానం ఖాతాలో జమచేయడం జరుగుతుందని పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, పర్యవేక్షణ అధికారి గుండేడు మునలమ్మ, నిర్వహణ అధికారి భిక్షమావారి, దేవాలయ చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ధర్మకర్తలు మల్లం పరిరక్షణ నరేందర్, బూడిద రాణి, అర్చకులు రామాయణం మధుచార్యులు, గ్రామపెద్దలు, సిబ్బంది, తదితరులున్నారు.

## దశదినకర్మలకు ఆర్థిక సహాయం చేసిన శ్రీరామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్

మంగపేట రూరల్, (ప్రభాతవార్త):



మంగపేట మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గట్టిపల్లి రాజేష్ అనే యువకుడు అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందాడు. మృతుడి తల్లిదండ్రులను శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ కలిసి పరామర్శించి అనంతరం ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాడిశ ఆది, బాడిశ నవీన్, ఇందారపు రమేష్, మునిగెల మహేష్, కొమరం నితిన్, కొమరం శివాజీ, చౌలం బాబు, గ్రామస్తులు బొగ్గుల కృష్ణమూర్తి, కొమరం ఈశ్వరమ్మ, గట్టుపల్లి శీను, గట్టుపల్లి నాని, దబ్బగట్ల బాబు, సున్నం వంశీ, ఎస్కే వజీర్, గటిపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రచార హోరు

### కేసీఆర్ నాయకత్వానికే ప్రజల బ్రహ్మరథం

### బారాస మేనిఫోస్టో పేదలకు పేదలకు వరం

### బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు

ఏటూర్‌నాగారం, అక్టోబర్ 18, (ప్రభాతవార్త):

గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ప్రచార హోరు మొదలైంది . మండల కేంద్రంలోని 1వ వార్డు నందు శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయం నందు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు (లక్ష్మణ్‌బాబు), ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింట ప్రచారానికి బుధవారం బీఆర్ఎస్ పార్టీ శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఇంటింట ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌బాబు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, బీఆర్ఎస్ మేనిఫోస్టో పేదలకు వరం అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని, ములుగుగడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జెడ్పి చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతుందని, అభివృద్ధి చూసి ఆశీర్వదించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ రూపొందించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించడంతో పాటు అమలైన సంక్షేమ పథకాలను వివరించి వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు వలియాబీ సలీం, సర్పంచ్ ఈసం రామమూర్తి, ఎంపిపి అంతంటి విజయ నాగరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, తుమ్మ మల్లారెడ్డి , కాకులమర్రి ప్రదీప్‌రావు, తాడూరి రఘు, సర్దార్ పాషా, రాంనర్సయ్య, గండేపల్లి నర్సయ్య, ఎంపిటీసీలు కమ్మరి స్వప్న, చంద్రబాబు, కోట నర్సింహులు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ వినియోగ చార్జీలు ఆన్‌లైన్‌లో చెల్లించాలి

తొర్రూరు రూరల్, అక్టోబర్18, (ప్రభాతవార్త

విద్యుత్ వినియోగ చార్జీలను వినియోగదారులందరు ఆన్‌లైన్‌లో తమ బిల్లులను చెల్లించాలని విద్యుత్ సూపరింటెండెంట్ నరేష్ అన్నారు. బుధవారం మండలంలోని గుర్తూరు గ్రామంలో వినియోగదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ అధికారులు కృషిచేస్తున్నందున అందుకు తగ్గట్టుగా వినియోగదారులు సహకరించాలని అన్నారు. విద్యుత్ అధికారులు బిల్లులు అడుగకముందే వినియోగదారులు తమ మొబైల్‌ఫోన్‌లో బిల్లులు చెల్లించి సమయాన్ని ఆదా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, సర్పంచ్ మోత్కూరి రవీంద్రచారి, ఎంపిటిసి మెరుగు మాధవిరమేష్, డిఈ మధుసూదన్, ఏఈ వంశీ, ఎస్ఏఓ సంతోష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు

పెద్దవంగర, అక్టోబర్18, (ప్రభాతవార్త



మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఈదురు యాకయ్య, గజ్జి అశోక్, గజ్జి సందీప్, ఆవుల నారాయణ, పిట్ట కొమురయ్య, ఆవుల విజయ్‌లు బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిఎం కేసీఆర్, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేస్తున్న అభివృద్ధిని చేసే బిఆర్ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి భారీ మెజార్టీతో గెలుపొందేలా కృషిచేస్తామన్నారు.

# దసరాకు సిద్ధమవుతున్న దశకంఠుడి కటౌట్లు





### కటౌట్ల తయారీ బిజీలో యువకులు

గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

దసరా అంటే ఒకప్పుడు బొడ్రాయి పూజలు... కానీ ఇప్పుడు మిరిమిట్లు గొలిపే బాణాసంచాతో రావణాసురుడి కటౌట్లు పేల్చివేయడం...గత కొన్ని సంవత్సరాలుగా ఈ వేడుకలు జనాలను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. విజయదశమి అంటే చెడుపై మంచి సాధించిన విజయంగా చెప్పుకునే సందర్భంగా లోక కంఠకుడైనా రావణాసురుడిని దుష్ట సంహారంలో భాగంగా శ్రీరాముడు సంహరించిన ఘట్టాన్ని ఈ వేడుక ద్వారా ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఒకప్పుడు కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన రావణాసుర వధ ఘట్టాలు క్రమేపి గ్రామగ్రామాన వ్యాపిస్తున్నాయి. ప్రతి సంవత్సరం లాగే ఈ సారి కూడా దసరా పర్వదినం సందర్భంగా ఈ వేడుక కనువిందు చేయనుంది. ఇందుకొరకు రావణుడి కటౌట్ల తయారీలో నిర్వాహకులు నిమఘ్నమయ్యారు. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో దసరా రోజు రవాణసంహార వేడుక అనేక సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నది. ఏటేటా ఈ ఉత్సవాలను రెట్టించిన ఉత్సాహంతో నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం రూ.4.50లక్షల అంచనా వ్యయంతో దసరా వేడుక నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించుకున్న నిర్వాహకులు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. హిందూ ఉత్సవ సమితి, స్థానిక గ్రామపంచాయతీల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తుండగా రావణుడి కటౌట్ల తయారీని కొనసాగిస్తున్నారు. ఈనెల 23న దసరా పర్వదినం జరుపుకోనున్న క్రమంలో ఆరోజు రాత్రి సమయంలో స్థానిక అంగడి మైదానంలో నిర్వహించే ఈ వేడుకలో 40 అడుగుల రావణుడి కటౌట్ను బాణాసంచాతో పేల్చివేసేందుకు అన్ని సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక శివాలయ ప్రాంగణంలో కటౌట్ల తయారీ చేపట్టారు. స్థానికంగా రావణుడి కటౌట్లు బాగా తయారు చేస్తారనే పేరుతో బయటి మండలాలు, గ్రామాల నుండి కూడా నిర్వాహకులు గూడూరు వైపే చూస్తుండడంతో కటౌట్ల తయారీ సంఖ్య ఏటేటా పెరుగుతున్నది. కనిష్టంగా 20 అడుగుల నుండి గరిష్టంగా 40 అడుగుల ఎత్తుతో ఈ కటౌట్లు తయారు చేస్తున్నారు. ఇందుకొరకు వెదురు, పేపర్ ఎక్కువగా వాడుతారు. పది తలలతో కొట్టొచ్చినట్లుగా కనిపించే విధంగా కటౌట్ల తయారీకి యువకులు శ్రమిస్తున్నారు. ఈ సందర్భంగా కటౌట్ల తయారీ బాధ్యత నిర్వహిస్తున్న బొల్లికొండ రాజుగౌడ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం తమ ఆధ్వర్యంలో 12 భారీ కటౌట్లు తయారు చేస్తున్నట్లు తెలిపారు.

# కాంతారావు మృతి ప్రజాపంథాకు తీరనిలోటు



గంగారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన అల్లెం కాంతారావు మృతి సిపిఐఎంఎల్ ప్రజాపంథా పార్టీకి తీరని లోటని ప్రజాపంథా సంయుక్త మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాంతారావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి మృతుడిచిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన పిలుపులో కాంతారావు చురుకుగా పాల్గొనే వాడని, పార్టీ నాయకత్వానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండేవారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘిస్తూ అటవీ సంపదను కార్పోరేట్ కంపెనీలకు అంటగట్టే ప్రయత్నం జరుగుతున్న ఈ తరుణంలో కాంతారావు లాంటి చురుకైన కార్యకర్త లేకపోవడం పార్టీకి లోటని అన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులందరికీ హక్కు పత్రాలు ఇస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలంతా ఏకమై పోరాటాలు చేయడమే కాంతారావుకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా డివిజన్ నాయకులు ఈసం సారయ్య, మండల నాయకులు నాగేశ్వర్‌రావు, పాపయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసిన బిఆర్ఎస్‌కే పట్టం కట్టండి



కేసముద్రం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ అభివృద్ధికి పాటుపడుతున్న బిఆర్ఎస్ పార్టీకే తిరిగి ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టాలని మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కోరారు. మండల కేంద్రంలోని హరిహర గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించిన బూత్ లెవల్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో తొమ్మిదేళ్లగా తాను కూడా నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసానన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాల గురించి పార్టీ శ్రేణులు ఇంటింటికి ప్రచారం చేయాలని కోరారు. అందరు కలిసికట్టుగా పార్టీ గెలుపు కొరకు కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, ఆత్మ చైర్మన్ నెహ్రూరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, కమటం శ్రీను, రావుల రవిచందర్‌రెడ్డి, సత్యనారాయణ రావు, నవీన్‌రెడ్డి, యాకుబ్‌రెడ్డి పాల్గొన్నారు.

# పెంచిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి



కొత్తగూడ అక్టోబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా సామాన్య ప్రజలు భరించలేనంతగా పెంచిన నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ బుధవారం అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకెఎంఎస్ కొత్తగూడ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ రమాదేవికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సనప సోమయ్య, గుజ్జు దేవేందర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాల ప్రజలు భరించలేనంతగా పాలకవర్గ ప్రభుత్వాలు నిత్యజీవితంలో ఉపయోగించుకునే నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నందని అన్నారు. ఉప్పుపప్పులు నూనె తదితర వంట సరుకులకు సంబంధించిన వంటగ్యాస్ ధరలను ఎప్పటికప్పుడు పెంచుతూ దళారులకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్క వెంకటయ్య, బూర్క బుచ్చిరాములు, యాదగిరి యుగేందర్, గజ్జి సోమయ్య, రామచంద్రు, మహేందర్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి విద్యార్థుల వివరాలు సరిచూసుకోవాలి

మహబూబాబాద్‌రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త

జిల్లాలోని ప్రభుత్వ, ప్రవేటు విద్యాసంస్థల నుండి మార్చిలో జరగనున్న ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల వివరాలను యుడిఐఎస్ఇ పోర్టల్ ద్వారా సకాలంలో సరి చూసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు కోరారు. ఈ పోర్టల్ ద్వారా వివరాలు అందజేయాలని పాఠశాల విద్య డైరెక్టర్ దేవసేన ఆదేశించిన క్రమంలో అన్ని పాఠశాలల యాజమాన్యాలు దీనిపై దృష్టి సారించాలన్నారు. పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థుల పేర్లు, వారి పుట్టినతేదీలు, తల్లిదండ్రుల పేర్లను ఈనెల 28లోగా పాఠశాలల అడ్మిషన్ రిజిష్టర్ల ప్రకారం పరిశీలించుకొని ఏవైనా తేడాలు గుర్తిస్తే వాటిని సరి చేసుకోవాలని సూచించారు. మళ్లీ ఆ తర్వాత సవరణల కొరకు ఎడిట్ ఆప్షన్ ఇచ్చే అవకాశం ఉండదని తెలిపారు.




## మహాలక్ష్మి అవతారంలో దుర్గామాత



గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం దుర్గామాత మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న మండపాల వద్ద భక్తులు అమ్మవారిని మహాలక్ష్మి దేవతగా అలంకరించి అష్టలక్ష్మి పూజలు నిర్వహించారు. స్థానిక శివాలయం, సాయిబాబా మందిరంతో పాటు ప్రధాన రహదారిపై దుర్గ బేకరి వద్ద నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అదేవిధంగా మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేసి ఘనంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో పూజించే క్రమంలో ఏరోజు అలంకరణలు ఆ రోజు చేస్తూ నిర్వాహకులు భక్తులను ఆకట్టుకుంటున్నారు. ప్రతి నిత్యం మండపాల వద్ద పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలు ఈనెల 15 నుండి ప్రారంభించిన క్రమంలో ఈనెల 24న ఉత్సవాల ముగింపు సందర్భంగా అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు.

## రాములుతండావాసికి డాక్టరేట్



గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని రాములుతండాకు చెందిన ధరంసోతు శ్రీనివాస్ జెఎన్‌టియు విశ్వవిద్యాలయం నుండి పిహెచ్‌డి పట్టా పొందాడు. హైదరాబాద్‌లో కూకట్‌పల్లిలోని జెఎన్‌టియు కళాశాలలో ఎంటెక్ పూర్తి చేసిన శ్రీనివాస్ 'సెంటర్ ఫర్ ఎనర్జీ స్టడీస్‌లో రెన్యువబుల్ ఎనర్జీ' ఉపయోగిస్తూ మంచినీటి శుద్ధీకరణ అనే అంశంపై చేసిన ప్రయోగానికి యూనివర్సిటీ తనకు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు శ్రీనివాస్ తెలిపాడు. ఈనెల 16న యూనివర్సిటీ సెమినార్‌లో నిర్వహించిన వివా వోస్ తర్వాత తనకు డాక్టరేట్ అందించినట్లు ఆయన తెలిపారు. సీనియర్ ప్రొఫెసర్ ఎవిఎస్ఎస్ కుమారస్వామిగుప్త పర్యవేక్షణలో తన రిసెర్చ్‌ను కొనసాగించినట్లు శ్రీనివాస్ తెలిపారు.

## పొంగులేటికి స్వాగతం పలికిన నాయకులు



గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ఏఐసిసి నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు బుధవారం ములుగులో చేపట్టిన బస్సుయాత్రకు తరలి వెళుతున్న మాజీ పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మార్గమధ్యంలోని గూడూరు వద్ద స్వాగతం పలికారు. ప్రధాన రహదారిపై ఉన్న యూత్‌కాంగ్రెస్ కార్యాలయం వద్ద శ్రీనివాస్‌రెడ్డికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికిన నాయకులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధుతో పాటు ఎద్ల నరేష్‌రెడ్డి, సర్పంచ్ రవిసింగ్‌రాథోడ్, చీకటి శ్రీనివాస్, గోపగాని మహేందర్, దారావత్ కిషన్, మాలు, సంజయ్, ఈరు పాల్గొన్నారు.

# యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి :

బుధవారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్స రాలు నిండిన యువతీ యువకులు అందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరు స్వేచ్ఛ వాతావ రణంలో బాధ్యతగా ఓటుహక్కు వినియో గించుకో వాలని పేర్కొన్నారు. సమాజంలో అత్యంత విలువైనది, వజ్రాయుధం లాంటిది ఓటుహక్కు అని, దాని ద్వారా ఏదైనా సాధించ వచ్చు నన్నారు. యువతీ యువకులు ప్రజలందరు ఓటు ప్రాముఖ్యత గురించి తెలుసు కొని ఓటును తప్పకుండా వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకుని మెరుగైన సమాజంకోసం ప్రతీ ఒక్కరు కృషి చేసుకోవాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటు అవగాహన, ప్రాముఖ్యతపై అనేక కార్యక్రమాలు చేపడుతుందని, జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా ఆ



కార్యక్ర మాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మీడియా సామాజిక మాధ్యమాలు వివిధ కళా రూపాల ద్వారా కార్యక్రమాలు ప్రచా రం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఇతర ఏదైనా విషయాలకు సంబంధించి వ్యక్తిగత, మతపరమైన దూషణలు, పత్రికా ప్రకటనలు చేయడం, ఉద్దేశపూర్వక వార్తలు తదితర అంశాలను ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎన్నికల సంఘం, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోబ డుతుందని ఆయన ఈసందర్భంగా గుర్తుచేశారు. ఎన్నికలకు సంబంధించి ప్రతీ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం కలెక్టర్ ఆఫీసులో కూడా ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసి (1950) టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, నేరుగా గానీ ఈ టోల్‌ఫ్రీ నంబర్ గానీ ఏదైనా ఎన్ని కలకు సంబంధించిన ఫిర్యా దులు ఉంటే చేయవచ్చని ఆయన పిలుపు నిచ్చారు.

**- జిల్లాలో రిటర్నింగ్ అధికారుల హెల్ప్‌డెస్క్ నెంబర్ల వివరాలు..:**

జనగామ రిటర్నింగ్ అధికారి కార్యా లయం హెల్ప్‌డెస్క్ నెంబర్ 7416784671, అదే విధంగా పాలకుర్తి రిటర్నింగ్ అధికారి కార్యా లయం హెల్ప్‌డెస్క్ నెంబర్ 08716 293571, రిటర్నింగ్ అధికారి కార్యాలయం స్టేషన్‌ఘన్‌పూర్ హెల్ప్‌డెస్క్ నెంబర్ 087111 298066లలో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణపై మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, అంచనాల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, సోషల్ మీడియా, ఐటీ సైబర్ క్రైమ్ వీడియో సర్వేలైన్ సిస్టం, ఎన్నికల విభాగం, సిబ్బంది నిత్యం విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# అంతర్జాతీయ సెమినార్‌లో ప్రసంగించడానికి ఆచార్య మల్లారెడ్డికి ఆహ్వానం

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 18 ప్రభాతవార్త :*

కేయూ గణితశాస్త్ర ఆచార్యులు ఆచార్య పి.మల్లారెడ్డికి ఇండోర్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఈనెల 18నుంచి 20మధ్య జరుగు ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో రెండవరోజు ఈనెల 19న జరుగు ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ అప్లైడ్ మాథెమాటిక్స్ అండ్ మెకానిక్స్ అనే అంశంపై ప్రసంగించడానికి ఆహ్వానం లభించింది. ఈ కాన్ఫరెన్స్‌లో ప్రపంచవ్యాప్తంగా అప్లైడ్ మాథె మాటిక్స్ అండ్ మెకానిక్స్‌లోని ఆచార్యులు, పరిశో ధకులు, పారిశ్రామిక వర్గాలు, రీసెర్చ్, డెవలప్ మెంట్ సంస్థల ప్రతి నిధులు హాజరవు తారని, ఈ కాన్ఫరెన్స్ ద్వారా గణితం, ఇంజ నీరింగ్ రెండు విభా గాల్లో సం యుక్తంగా వస్తున్న విస్తృత మార్పులు మాథెమాటిక్స్, మెకానిక్స్ కంప్యూ టేషన్‌లో వస్తున్న మార్పులకు ఈ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ వేదిక అవుతుందని, తద్వారా మారుతున్న శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఈ విస్తృత మార్పుల విని



యోగం తద్వారా వివిధ రంగాల్లో మానవాళి అత్యవసరాలకు, అవస రాలకు తీసుకొస్తున్న అడుగులపై విస్తృత చర్చ జరుగు తుందని, అటు వంటి కాన్ఫరెన్స్‌లో ప్రసంగించడం గొప్ప అవకాశం అని ఆచార్య మల్లారెడ్డి అన్నారు. ఆచార్య మల్లారెడ్డిని పలువురు బోధనా బోధ నేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# రామప్పలో పూజలు నిర్వహించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ

## శివునికి మొక్కులు చెల్లించిన రాహుల్ గాంధీ రామప్ప టూ రామంజాపూర్ బస్సులో రోడ్ షో

*ములుగు / వెంకటాపూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

ప్రపంచ ప్రసిద్ధి గాంచి, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని రామంజాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మహిళా డిక్లరేషన్ పై ప్రకటన చేయనున్నారు. ఈ సందర్భంగా వారు ఢిల్లీ నుండి హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో వచ్చి అక్కడి నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామప్ప దేవాలయానికి విచ్చేశారు. వారిని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఉత్తమ కుమార్ రెడ్డి, బట్టి విక్రమార్క, కోమటి రాజగోపాల్ రెడ్డి, ములుగు ఎమ్మెల్యే సీతక్క లతో పాటు పలువురు నాయకులు రాహుల్ గాంధీకి, ప్రియాంక గాంధీకి స్వాగతం పలికారు. దేవాలయంలోకి చేరుకున్న వారికి ఆలయ



పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాహుల్ గాంధీ మొదటి నుండి శివ భక్తుడైనందున ఆయన బస్సు యాత్ర నిర్వహించే ముందు రామప్పలోని రామ లింగేశ్వరుడిని దర్శించుకొని మొక్కులు చెల్లించు కొని దేవాయలంలోని అబ్బుర పరిచే శిల్ప కళా సంపదను వారు తిలకించారు. రామప్ప దేవా యలం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ రామప్ప దేవాలయం విశిష్టతను వారికి తెలియజేశారు. ప్రధానంగా గుడిలో ఉన్న శిల్పాలు, నీటిలో తేలియాడే ఇటుకలు, సరిగమపదనిసలు వినిపించే రాతి ఫ్లూట్ ను ,నంది మండపంలోని నంది శ్వరుడిని ఆయన దర్శించుకున్నారు. ఆలయ ంలోని ప్రత్యేకతలను, మూడు రంగులతో రాళ్లతో తయారుచేసిన శిల్పాలను, గుడి కట్టడం, ఇసుక బునాదిపై (సాండ్ బాక్స్ టెక్నాలజీ) స్టార్ ఆకారంలో గుడి నిర్మాణం, నాగిని, రాగిని శిల్పాలు, గుడిచుట్టు ఉన్న ఏనుగుల వరుసల విగ్రహాలను వారు తిలకించారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు రామప్ప సందర్భంగా ములుగు ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. రామప్ప నుండి రామంజాపూర్‌కు వెళ్లిన రాహుల్ గాంధీరామప్ప దేవాలయాన్ని సందర్శించుకున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు రామప్ప నుండి రామంజాపూర్ గ్రామ సమీపంలోని బహిరంగ స్థలం వద్దకు భారీ పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేకంగా రూపొందించిన బస్సులో రోడ్ షో నిర్వహిస్తూ సభాస్థలి వద్దకు చేరుకున్నారు. రామప్ప దేవాలయం సమీపంలో ప్రారంభమైన బస్సు యాత్ర పాలంపేట, గుంటూరు పల్లి మీదుగా రామంజాపూర్ సమీపం లోని బహిరంగ



### సభా వేదికపై స్వాగం పలికిన కాంగ్రెస్ అభ్యర్థులు సీతక్క, గండ్ర సత్యనారాణ రావు

**జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ప్రకాశ్ రెడ్డి**

**ములుగు, వెంకటాపూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**

ములుగు, భూపాలపల్లి జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు రాగా, బహిరంగ సభా వేదిక పైన వారికి ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రకాశ్ రెడ్డిలు స్వాగతం పలికారు. అనంతరం ములుగు ఎమ్మెల్యే సీతక్క, భట్టి విక్రమార్క, రేవంత్ రెడ్డిలు మాట్లాడారు.

# బయ్యారంలో బిఆర్ఎస్‌కు భారీ షాక్

## -బిఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు

*మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త*



ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. నియోజకవర్గంలో బయ్యారంకు చెందిన 9మంది సర్పంచ్‌లు, ఆరుగురు ఉపసర్పంచ్‌లు, 2ఎంపిటిసిలు, 5పిఏసిఎస్ డైరెక్టర్లు, పలువురు వార్డు సభ్యులు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా బుధవారం వారందరు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పోకడలు, ఆమె భర్త హరిసింగ్ విధానాలు నచ్చక తాము బిఆర్ఎస్ పార్టీని వీడామన్నారు. కాంగ్రెస్ పార్టీలో అయితేనే తమకు సముచిత గౌరవం లభిస్తుందని కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్లు వారు తెలిపారు. ఏది ఏమైనా ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఇదే పెద్ద ఎదురుదెబ్బ అని నియోజకవర్గ రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# ఘనంగా ఐదవరోజు బతుకమ్మ

*మహబూబాబాద్, అక్టోబర్18, ప్రభాతవార్త*



గత నాలుగు రోజుల నుండి ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు జిల్లాలో అంబరాన్నంటుతున్నాయి. ఈ సందర్భంగా ఐదవరోజు బతుకమ్మ సందర్భంగా జిల్లా పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మితో కలిసి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తీరొక్క పూలు తంగేడు, గునుగు, బంతి, చామంతి, టేకు, తామెర తదితర రంగురంగుల పూలను తెచ్చి ఎంపి స్వయంగా బతుకమ్మను పేర్చారు. ఐదవ రోజు అట్లబతుకమ్మను జరుపుకొని అమ్మవారికి నైవేద్యంగా అట్లు, దోశలు పెట్టి పూజించారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని ఎంపి కవిత అన్నారు. సాయంత్రం సమయంలో మహిళలతో కలిసి బతుకమ్మల చుట్టూచేరి కోలాటాలు వేస్తూ పాటలు పాడుతూ అంగరంగ వైభవంగా బతుకమ్మ పాటలు పాడారు. మహిళలు భారీ ఎత్తున బతుకమ్మలు పేర్చి ఆడడంతో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. అనంతరం ప్రసాదాలు పంపిణీ చేసి మహిళలకు వాయినాలు ఇచ్చారు.

# కొత్తఎపిక్ ఓటర్ స్లిప్పు అందించిన ఎర్రబెల్లి

*పర్వతగిరి, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా పర్వత గిరి మండల కేంద్రంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మంత్రి స్వగృ హంలో స్థానిక బూత్ లెవెల్ ఆఫీసర్ మేడిశెట్టి కర్ణాకర్‌కొత్త ఎపిక్ నెంబర్‌తో ఉన్న ఓటర్ స్లిప్పును బుధ వారం అందించారు. గతం లో 14 నెంబర్లు ఉన్న ఎపిక్ నెంబరు ప్రస్తుతం ఎన్నికల నియమావళి అనుసరించి పది నెంబర్లుగా మార్చబడిన సందర్భంగా కొత్త ఓటర్ స్లిప్పును అందించారు.